

PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక
# ప్రజాసీమ
జాతీయ తెలుగుదినపత్రిక

విలేకరులు కావలెను.
నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ
పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న
నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు
నియోజకవర్గ ఇన్‌చార్జులు,
మండల విలేకరులు కావలెను
సంప్రదించవలసిన నెంబర్లు
8074596109, 9676747256

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 45 | శనివారం 23, మే 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari



# గుత్తాధిపత్యంపై పవన్ కన్నెర్ర

- జల్‌జీవన్ మిషన్ నిధుల బదలీ వ్యవహారంలో తీవ్ర అసంతృప్తి
- కేంద్రం నుంచి ప్రత్యేకంగా రప్పించిన రూ 1700 కోట్ల చెల్లింపులపై వివాదం
- చిన్న కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వకుండా బడా కాంట్రాక్టర్‌కు భారీ బదలీలు జరిగాయన్న ఆరోపణలు
- జనసేన కార్యాలయం ఎదుట చిన్న కాంట్రాక్టర్ల ధర్నాతో వేడెక్కిన పరిస్థితి
- "ఆత్మగౌరవం దెబ్బతింటే సహించను" అంటూ కూటమికి పవన్ కళ్యాణ్ పరోక్ష హెచ్చరిక

ఏపీ బ్యూరో (ప్రజాసీమ): రాష్ట్ర రాజకీయాల్లో మళ్లీ జల్‌జీవన్ మిషన్ నిధుల వ్యవహారం చర్చనీయాంశమైంది. గ్రామీణ ప్రాంతాలకు తాగునీరు అందించాలన్న లక్ష్యంతో అమలవుతున్న ఈ కేంద్ర పథకానికి సంబంధించిన ?1700 కోట్ల నిధుల చెల్లింపులపై ప్రభుత్వ వర్గాల్లో పెద్ద దుమారం చెలరేగినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా చిన్న కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన బిల్లులు ఒకే బడా కాంట్రాక్టర్‌కు మళ్లించారన్న ఆరోపణలు రాజకీయంగా వేడి పుట్టిస్తున్నాయి. ఈ నిధులను కేంద్రం నుంచి రప్పించేందుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్వయంగా ఢిల్లీ స్థాయిలో కసరత్తు చేసినట్లు జనసేన వర్గాలు చెబుతున్నాయి. అయితే రాష్ట్ర ఖజానాకు నిధులు జమ అయిన కొద్ది వ్యవధిలోనే పెద్ద మొత్తంలో చెల్లింపులు ఒకే కాంట్రాక్టర్‌కు బదిలీ అయ్యాయన్న సమాచారం బయటకు రావడంతో వివాదం ముదిరింది.

**చిన్న కాంట్రాక్టర్ల ఆవేదన**

జల్‌జీవన్ మిషన్ పనుల్లో గ్రామీణ స్థాయిలో నిజంగా పని చేసిన వారు చిన్న, మధ్యతరహా కాంట్రాక్టర్లేనని ఈ వ్యవహారం మరోసారి గుర్తు చేసింది. బ్యాంకు అప్పులు, మెటీరియల్ ఖర్చులు, కార్మికుల వేతనాలతో ఇప్పటికే ఒత్తిడిలో ఉన్న కాంట్రాక్టర్లు బిల్లులు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తమ కోసం కేంద్రం నుంచి తెచ్చిన నిధులు బడా కాంట్రాక్టర్లకు వెళ్లిపోయాయని తెలుసుకున్న కొందరు చిన్న కాంట్రాక్టర్లు జనసేన కార్యాలయం ఎదుటే ధర్నాకు దిగినట్లు తెలుస్తోంది.

**పనుల కేంద్రీకృతంపై పవన్ అసహనం**

ఈ వ్యవహారంలో ముఖ్యంగా వినిపిస్తున్న పదం --- "గుత్తాధిపత్యం". ప్రభుత్వ పనులు, నిధులు కొద్దిమంది చేతుల్లోనే కేంద్రీకృతం కావడంపై పవన్ కళ్యాణ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. జల్‌జీవన్ మిషన్ పనులను పెద్ద ప్యాకేజీలుగా కాకుండా చిన్న చిన్న భాగాలుగా విభజించి ఎక్కువ మందికి అవకాశాలు ఇవ్వాలన్న ఉద్దేశంతో ఆయన ముందుకు వెళ్లినట్లు చెబుతున్నారు. ఉత్తరప్రదేశ్‌లో యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం ఈ పథకాన్ని వేలాది చిన్న పనులుగా విభజించి అమలు చేసిన మోడల్‌ను కూడా పవన్ అధ్యయనం చేసినట్లు ప్రచారం జరుగుతోంది. కానీ ఆ ఉద్దేశ్యాన్ని పక్కనబెట్టి, చెల్లింపులు మళ్లీ ఒకే వర్గానికి కేంద్రీకృతం కావడంతో ఆయన తీవ్ర అసహనానికి గురైనట్లు సమాచారం.

**కూటమిలో రాజకీయ సంకేతాలు**

ఈ వివాదం తర్వాత జరిగిన ఆత్మీయ సమావేశంలో పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలు కూడా రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి. "ఆత్మగౌరవం దెబ్బతింటే సహించను" అన్న వ్యాఖ్యలతో ఆయన కూటమి భాగస్వాములకు పరోక్ష సందేశం ఇచ్చారన్న విశ్లేషణ వినిపిస్తోంది. ఇప్పటివరకు కూటమి స్థిరత్వం కోసం సహనంతో వ్యవహరిస్తున్న పవన్ కళ్యాణ్, ఈ అంశంలో మాత్రం తీవ్రంగా స్పందించడం గమనార్హం. ఇకపై ప్రభుత్వ నిర్ణయాల్లో పారదర్శకత, చిన్న కాంట్రాక్టర్లకు న్యాయం, గుత్తాధిపత్యానికి చెక్ పెట్టడం వంటి అంశాలపై జనసేన మరింత దూకుడుగా వ్యవహరించే అవకాశం ఉందన్న చర్చ కూడా రాజకీయ వర్గాల్లో మొదలైంది.

**అసలు ప్రశ్న ఇప్పుడే మొదలు**

జల్‌జీవన్ మిషన్ నిధుల వివాదం ఇప్పుడు ఒక పెద్ద ప్రశ్నను లేవనెత్తుతోంది. ప్రభుత్వ పథకాల అసలు లబ్ధి గ్రామీణ స్థాయిలో పని చేసే చిన్న వర్గాలకు చేరుతోందా? లేక భారీ కాంట్రాక్టర్ల చుట్టూ తిరిగే వ్యవస్థలోనే చిక్కుకుపోతుందా? ఈ వివాదం ప్రభుత్వం చెల్లింపుల వ్యవస్థను మరింత పారదర్శకంగా మారుస్తుందా? ప్రతి బిల్లును ప్రజలకు అందుబాటులో ఉంచే డాష్‌బోర్డ్ తీసుకొస్తుందా? చిన్న కాంట్రాక్టర్లకు నిజంగా న్యాయం జరుగుతుందా? అనేదే ఇప్పుడు రాజకీయ వర్గాల్లోనూ, గ్రామీణ కాంట్రాక్టర్లలోనూ చర్చగా నడుస్తోంది.

# అగ్ని గుండంలా ఆంధ్రప్రదేశ్
## సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు



2 లో

- రాష్ట్రంలో ఎండల తీవ్రత, వడగాల్పులపై సీఎం చంద్రబాబు సమీక్ష
- చలివేంద్రాలు, మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయాలని ఆదేశం
- తీవ్ర ఉష్ణోగ్రతలున్న ప్రాంతాల్లో స్థానికంగా సెలవులు ప్రకటించాలని సూచన
- గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో తాగునీటి కొరత లేకుండా చూడాలని స్పష్టం
- ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్లకు దిశానిర్దేశం

రాష్ట్రంలో రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, వడగాల్పుల తీవ్రత దృష్ట్యా ఏపీలోని కూటమి ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ క్రమంలో, చేపట్టాల్సిన సన్నద్ధత చర్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతిలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. హీట్‌వేవ్ పరిస్థితులను ఎదుర్కొనేందుకు తక్షణమే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు రాష్ట్రవ్యాప్తంగా అవసరమైన చోట్ల టెంట్లు, చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. వీటి ద్వారా ప్రజలకు చల్లని నీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఎండల తీవ్రత అత్యధికంగా ఉన్న ప్రాంతాల్లో పరిస్థితులను బట్టి స్థానికంగా సెలవులు



## 23వ తేదీన పిడుగురాళ్ల
# వైద్య కళాశాలపై అభ్యంతరాల స్వీకరణ

గుంటూరు,మే 22 : పిడుగురాళ్ల ప్రభుత్వ వైద్య కళాశాలపై శనివారం అభ్యంతరాలను స్వీకరిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పిడుగురాళ్ల ప్రభుత్వ వైద్య కళాశాలపై అభ్యంతరాలను గుంటూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం డి.ఆర్.సి సమావేశ మందిరంలో ఈ నెల 23వ తేదీన స్వీకరించడం జరుగుతుందన్నారు. అభ్యంతరాలు లేదా ఇతర అంశాలు ఉంటే వాటికి సంబంధించిన పూర్తి సమాచారంతో వచ్చి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన గల కమిటీకి సమర్పించవచ్చని వివరించారు.

# రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కు వినతి

## - టిడిపి రాష్ట్ర కార్యదర్శి మోహన్ రెడ్డి

## - జ్యోతి - ఖాదర్ బంగ్లా బ్రిడ్జి నిర్మాణ పనులపై మంత్రి సానుకూల స్పందన








సిద్ధవటం ( ప్రజా సీమ) : తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ కడప జిల్లా రెండు రోజుల పర్యటన సందర్భంగా గురువారం సాయంత్రం కడప శ్రీరాజరాజేశ్వరి కళ్యాణమండపం ఎదురుగా ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి శనివారపు మోహన్ రెడ్డి పాల్గొని రాష్ట్ర మంత్రివర్యులను కలిసి జ్యోతి- ఖాదర్ బంగ్లా బ్రిడ్జి నిర్మాణ పనులు ఏర్పాటుపై మంత్రికి వివరించి వినతి పత్రం అందజేయడం జరిగిందని మోహన్ రెడ్డి అన్నారు మంత్రి సానుకూలంగా స్పందించి త్వరలో బ్రిడ్జి పనులు ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని మోహన్ రెడ్డి తెలియజేశారు తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా బాధితులు చేపట్టిన తర్వాత మొట్టమొదటిసారిగా కడప జిల్లాకు విచ్చేసిన లోకేష్ ను కలిసి అభినందనలు తెలియజేయడం జరిగిందని ఆయన అన్నారు కడపకు నారా లోకేష్ రాకతో కార్యకర్తల్లో నూతన ఉత్సాహం మొదలైందని యువగలం రథసారధికి , టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇవ్వడంతో ఇటు పార్టీలోని కార్యకర్తలకు పార్టీ కార్యక్రమాలకు ఫుల్ జోష్ మొదలయిందని ఆయన అన్నారు ఇటు పార్టీని, అటు రాష్ట్రంలో పరిశ్రమలను, పెట్టుబడులను తీసుకురావడంలో నిరంతరం పనిచేస్తున్నారని అహర్నిశలు రాష్ట్రం కోసం తండ్రి, కొడుకు కష్టపడుతున్నారని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిద్ధవటం సింగల్ విండో అధ్యక్షులు దారపునేని దశరథ రామానాయుడు , సిద్ధవటం తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వీరనాల రామచంద్ర తదితరులు పాల్గొనడం జరిగింది

# భాజపా జిల్లా అధ్యక్షుడు నరేంద్ర కుమార్ రెడ్డికి అభినందనలు వెల్లువ

## - ఘనంగా సన్మానించిన చల్లపల్లె,డాక్టర్ ఎన్. సేతు



మదనపల్లె (ప్రజా సీమ) : బిజెపి జిల్లా నూతన అధ్యక్షుడిగా ఇటీవల పులి నరేంద్ర కుమార్ రెడ్డి నియమితులైన సంగతి విధితమే. ఈ మేరకు శుక్రవారం మదనపల్లె పట్టణం,సొసైటీ కాలనీ నందుగల విజయభారతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు బీజేపీ సీనియర్ నాయకులు చల్లపల్లె నరసింహ రెడ్డి,విజయభారతి చైర్మన్ డాక్టర్ సేతు,కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. ఇందులో భాగం నరేంద్ర కుమార్ రెడ్డిని పూలమాల,శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.?ఈ సందర్భంగా చల్లపల్లె మాట్లాడుతూ నరేంద్ర కుమార్ రెడ్డి నాయకత్వంలో జిల్లాలో బిజెపి మరింత బలోపేతవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యకర్తలకు అండగా నిరంతరం ప్రజల్లో ఉంటూ,పార్టీ బలోపేతానికి కృషి చేసే వ్యక్తికి అధిష్టానం సరైన పదవి ఇచ్చిందని కొనియాడారు.?భవిష్యత్తు కార్యాచరణగా రాబోయే రోజుల్లో ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కారం చేస్తామని తెలిపారు. అనంతరం ఆకుల కృష్ణమూర్తి మాట్లాడుతూ పులి నరేంద్ర కుమార్ రెడ్డి నాయకత్వం జిల్లా బిజెపికి కొత్త ఉత్సాహాన్ని నింపుతుందనడంలో ఎటువంటి సందేహం లేదన్నారు. సాధారణ కార్యకర్తలను సైతం కలుపుకుపోతూ,పార్టీని క్షేత్రస్థాయికి తీసుకెళ్లడంలో ఆయన అనుభవం ఎంతగానో ఉపయోగపడుతుందని స్పష్టం చేశారు. నూతన అధ్యక్షుడు పులి నరేంద్ర కుమార్ రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన కేంద్ర,రాష్ట్ర బిజెపి అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. అందరినీ కలుపుకుని జిల్లాలో పార్టీ బలోపేతానికి,కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి శాయశక్తులా కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బర్నేపల్లె రవి కుమార్,డాక్టర్ జి. అజ్మతుల్లా ఖాన్,పూల నాగరాజు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంటి పరిసర ప్రాంతాలు పరిశుభ్రత తప్పనిసరి

## - వైద్యాధికారి డాక్టర్ శ్రీవిద్య



సిద్ధవటం, (ప్రజా సీమ) : వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తే సీజన్ వ్యాధులు దరిదాపుల్లోకి రావని వైద్యాధికారి డాక్టర్ శ్రీవిద్య తెలిపారు మండలంలోని ముమ్మిడిగుంటపల్లి గ్రామంలో శుక్రవారం డ్రై డే ఫ్రైడే సందర్భంగా వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా సబ్ యూనిట్ అధికారి ఇండ్ల సుబ్బరాయుడు శుక్రవారం మాట్లాడుతూ మాధవరం పీహెచ్ఏ పరిధిలోని ముమ్మడి గుంటపల్లి లో డ్రై డే ఫ్రైడే సందర్భంగా ప్రతి ఒక్కరూ శుభ్రత పరిశుభ్రత పాటించాలని దోమలు కుట్టకుండా రాత్రి వేళలో ప్రతి ఒక్కరూ దోమతెరలు ప్రతి ఒక్కరూ వాడాలని గృహాల చుట్టూ మురికి నీరు లేకుండా చూడాలని వారానికి ఒకరోజు మీ గృహాల్లో ఉన్న నీటిని పూర్తిగా తొలగించి కొత్త నీటిని నింపాలని శుభ్రత పరిశుభ్రత పాటిస్తే సీజన్ వ్యాధులు దరిదాపుల్లెకి రావని తెలిపారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు రమణయ్య, జ్యోతికల, ఆరోగ్య కార్యకర్తలు ఆశ వర్కర్లు పాల్గొన్నారు

# సొసైటీ కార్యాలయానికి తాళాలు వేసి నిరసన వ్యక్తం చేసిన రైతులు

## -లిఖిత పూర్వకంగా ఆర్జీ ఇస్తే ఉన్నతాధికారుకు నివేదిక -సొసైటీ విచారణ అధికారి కమలమ్మ




వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ: స్థానిక చింతలమడుగుపల్లె వ్యవసాయ సహకార సొసైటీలో దాదాపు రూ 2 కోట్లుకు పైగా అవినీతి జరిగిందని ప్రాథమిక విచారణలో తెలింది. దీంతో కడప కో అపరేటవ్ బ్యాంకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పులివెందుల కో అపరేటవ్ బ్యాంకు సబ్ డివిజనల్ అధికారినైనా కమలమ్మను విచారణకు ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం చింతలమడుగుపల్లె సొసైటీలో విచారణ చేపట్టేందుకు విచ్చేయడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న కత్తులూరు, అలిరెడ్డిపల్లె, వేంపల్లె, చింతలమడుగుపల్లెతో పాటు ఆయా గ్రామాల్లో ఉన్న రైతులు మాకుమ్మడి గా చింతలమడుగుపల్లె వ్యవసాయ సహకార సొసైటీ కార్యాలయం వద్దకు చేరుకొని విచారణ అధికారి కమలమ్మను తమకు అ న్యాయం జరిగిందని చుట్టు ముట్టారు. అలాగే కార్యాలయంకు తాళాలు వేసి నిరసన వ్యక్తం చేశారు. గతంలో చింతలమడుగుపల్లె సహకార సొసైటీలో సిఇఓగా పని చేసిన రామిరెడ్డి అవినీతికి పాల్పడినట్లు బైయారెడ్డి, ప్రసాద్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, పుల్లయ్య, సుదర్శన్ రెడ్డి, సుబ్బారెడ్డి, రామానందరెడ్డితో పాటు పలువురు రైతులు అరోపించారు. చింతలమడుగుపల్లె సొసైటీలో వివిధ రకాల రుణాలను 1400 మంది రైతులు తీసుకోన్నట్లు తెలిపారు. పంట రుణాల్లో రైతుల వద్ద నుంచి సిఇఓ రామిరెడ్డి 9 శాతం వడ్డీని వసూలు చేయాల్సి ఉండగా 12 శాతం వరకు వడ్డీలు వసూలు చేసినట్లు రైతులు అరోపించారు. 12 సంవత్సరాల నుండి సిఇఓ రామిరెడ్డి రైతుల నుండీ అధిక వడ్డీని వసూలు చేసి తన జేబులో వేసుకొంటున్నట్లు తెలిపారు. ఎస్టీ అదర్స్ రుణాల్లో కూడ అవినీతికి పాల్పడినట్లు చెప్పారు. ఒక్కోక రైతుకు సంబంధించిన రుణాల్లో రూ 15 నుండి రూ 20 వేల వరకు స్వాహా చేసినట్లు అరోపించారు. కోట్లల్లో అవినీతి చేసిన సిఇఓ రామిరెడ్డిపై ఎటువంటి చర్యలను ఉన్నతాధికారులు తీసుకోలేదని మండిపడ్డారు. విచారణ పేరుతో కాలయాపన చేయడం తప్పా సిఇఓపై చర్యలు తీసుకోక పోవడం దారుణమని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు విచారణకే పరిమితం అయ్యారని రైతులు దుయ్యబట్టారు. ఇప్పటికి 5 సార్లు విచారణ చేశారని అయిన సిఇఓ చేసిన అవినీతి బయట పడలేదా అని రైతులు ప్రశ్నించారు. రుణాల వడ్డీల రెన్యువల్ చేయకుండా కోట్లు రూపాయలను వ్యవసాయ సహకార సంఘం సీఈవో రామిరెడ్డి మింగి వేయడం జరిగిందని రైతులు చెప్పారు. రైతులకు అ న్యాయం చేసిన సిఇఓ రామిరెడ్డిని ఉద్యోగం నుండి తొలగించి రైతుల నుండి దోచేసిన డబ్బులను రైతులకు ఇప్పించడంతో పాటు ఆయనపై క్రిమినల్ కేసులు నమోదు చేసి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. విచారణలో సిఇఓ చేసిన అవినీతి బయట పడిన అధికారులు వాటిని గొప్యంగా దాచి పెట్టడం శోచనీయమని రైతులు అరోపించారు. డబ్బులు కట్టిన రసీదులను చూపించిన ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆన్ లైన్ లో రైతులు చెల్లించిన రసీదులను తనీఖీ చేసి సిఇఓ చేసిన అవినీతి బయట పడుతుందని చెప్పారు. రైతులు బ్రతకలేక రుణాలు తీసుకొంటే రైతులకు ఇచ్చిన రుణాల్లో సిఇఓ రామిరెడ్డి అవినీతికి పాల్పడినట్లు చెప్పారు. రైతులు ఇచ్చిన కొంత డబ్బు బ్యాంకులో జమ చేసి కొంత డబ్బులు స్వాహ చేసినట్లు రైతులు తెలిపారు.

అనంతరం అవినీతికి పాల్పిడిన సిఇఓ రామిరెడ్డిపై క్రిమినల్ చర్యలు తీసుకొని ఉద్యోగం నుండి తొలగించాలని విచారణ అధికారినైనా పులివెందుల కో అపరేటవ్ బ్యాంకు సబ్ డివిజనల్ అధికారి కమలమ్మకు రైతులు రాత పూర్వకంగా వినతి పత్రం అందజేశారు. దీంతో రైతులు ఇచ్చిన రాత పూర్వక వినతి పత్రాన్ని జిల్లా ఉన్నతాధికారుకు నివేదిక రూపంలో అందజేసి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. దీంతో రైతులు వెనుతిరిగి వెళ్లి పోయారు. సిఇఓ రామిరెడ్డిపై వచ్చిన అరోపణలపై విచారణ అధికారి కమలమ్మను వివరణ కోరగా ప్రజా సమస్యల వేదికలో కత్తులూరుకు చెందిన బైయా రెడ్డి, ప్రతాప్ రెడ్డిలు చింతలమడుగుపల్లె సహకార సొసైటీ సిఇఓ రామిరెడ్డిపై పిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కడప కోఅపరేటవ్ బ్యాంకు ఉన్నతాధికారులు తనకు విచారణ అధికారిగా వేయడంతో విచారణ చేసేందుకు వేంపల్లె సొసైటీ కార్యాలయంకు వచ్చినట్లు తెలిపారు. రాత పూర్వకంగా రైతులు అందరూ కలిసి వినతి పత్రం అందజేశారని చెప్పారు. విచారణలో సిఇఓ రామిరెడ్డి అవినీతికి పాల్పడినట్లు కనపడుతున్నట్లు తెలిపారు. రైతులకు న్యాయం చేసేందుకు జిల్లా ఉన్నతాధికారులకు నివేదిక అందజేయడం జరుగుతుందని విచారణ అధికారి కమలమ్మ తెలిపారు.

# కలకడ మండల రైస్ డీలర్లతో సమీక్ష సమావేశం నిర్వహించిన అధికారులు



కలకడ (ప్రజా సీమ) : కలకడ మండలంలోని రైస్ డీలర్లతో మండల తాసిల్దార్ మహేశ్వరి బాయ్ మరియు సివిల్ సప్లయ్స్ డీటీ ఫజీరుల్లా ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల పరిధిలోని రేషన్ దుకాణాల నిర్వహణ, ఈ-కేవైసీ ప్రక్రియ, స్టాక్ బోర్డుల నిర్వహణ తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ప్రతి రేషన్ దుకాణంలో స్టాక్ వివరాలు స్పష్టంగా కనిపించే విధంగా స్టాక్ బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని అధికారులు సూచించారు. అలాగే అర్హులైన లబ్ధిదారులందరికీ ఈ-కేవైసీ ప్రక్రియ పూర్తి చేయించి ప్రభుత్వ ఆదేశాలను కచ్చితంగా అమలు చేయాలని రైస్ డీలర్లకు తెలిపారు. ఈ నెల 26వ తేదీ నుంచి వృద్ధులు, వికలాంగులకు ప్రత్యేకంగా రేషన్ బియ్యం పంపిణీ చేపట్టాలని, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులుఆదేశించారు. ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను ప్రతి డీలర్ తప్పనిసరిగా పాటించాలని హెచ్చరించారు. లబ్ధిదారులకు సమయానికి నాణ్యమైన బియ్యం అందించడంతో పాటు రేషన్ పంపిణీలో పారదర్శకత పాటించాలని తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని అధికారులు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మండలంలోని రైస్ డీలర్లు, సివిల్ సప్లయ్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిగుండంలా ఆంధ్రప్రదేశ్... సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు

ప్రకటించే విషయాన్ని పరిశీలించాలని దిశానిర్దేశం చేశారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎక్కడా తాగునీటి సరఫరాకు అంతరాయం కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఎండల తీవ్రత, ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా అవగాహన కల్పించేందుకు జిల్లా కలెక్టర్లు మీడియా సమావేశాలు నిర్వహించాలని నిర్దేశించారు. ఈ సమీక్షా సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్‌తో పాటు విపత్తు నిర్వహణ, వైద్యారోగ్య, పురపాలక, పంచాయితీరాజ్ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# నిందితులకు కొమ్ముకాస్తూ తెలుగుదేశంపై నిందలు వేయడం సిగ్గుచేటు

## - ఇంట్లో తల్లి,చెల్లి అడిగే ప్రశ్నలకు జగన్ వద్ద సమాధానం లేదు
## - ఇంధన ధరలు పెంపు పాపం వైఎస్ఆర్సిపిదే
## - రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధి మదిపట్ల సూర్యప్రకాష్ విమర్శలు





మదనపల్లె (ప్రజా సీమ) : నిందితులను వైకాపా అధినేత మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి తనచుట్టూ పెట్టుకొని తెలుగుదేశం పార్టీపై నిందలు వేయడం సిగ్గుచేటని రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధి మదిపట్ల సూర్య ప్రకాష్ నిప్పులు చెరిగారు.శుక్రవారం మదనపల్లి పట్టణం స్థానిక రాజంపేట తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పులివెందుల ఎమ్మెల్యే జగన్మోహన్ రెడ్డి కన్నతల్లిని,సొంత చెల్లిని,మోసం చేశారని వారు అడిగే ప్రశ్నలకు వైసీపీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.గత ప్రభుత్వంలో ఇంధన ధరలు పెంపు పాపం వైఎస్ఆర్సిపిదేనని ఆరోపించారు.జగన్మోహన్ రెడ్డి చిన్నాన హత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వారికి అవకాశాలు ఇచ్చింది నిజం కాదా అనే నిలదీశారు.మాజీ సీఎం చేసే ఆరోపణలు వాస్తవ దూరమని ఖండించారు.వైఎస్ఆర్సిపి పార్టీలోనే ఎవరైతే ఆరోపణలు చేస్తున్నారో అదే వ్యక్తి పదవులను కట్టబెట్టడమే కాకుండా ఎంపీ,ఎమ్మెల్యేలుగా,పార్టీలో అవకాశాలు ఇచ్చిన చరిత్ర వారికె దక్కిందని విమర్శలు గుప్పించారు.వై ఎస్ కుటుంబంలో చంపిన,చంపించారనీ మీరు ఆరోపిస్తున్న వారందరికి పదవులతో సత్కారం చేసిన చరిత్ర మీదేనని ఆరోపణలు చేశారు.నీకోసం,నీ కుటుంబం కోసం అహర్నిశలు శ్రమించిన తల్లిని చెల్లిని నిర్ధాక్షణంగా గెంటి వేయడాన్ని ఏమంటారని ప్రశ్నించారు.జగన్మోహన్ రెడ్డి ఆరోపణలపై ప్రజలే విజ్ఞతతో ఆలోచించి వాస్తవాలు తెలుసుకోవాలని హితవు పలికారు.2019లో టిడిపి ప్రభుత్వం దిగిపోయే సమయంలో పెట్రోల్ ధర 75 రూపాయలు కాగా,వైసిపి ప్రభుత్వం దిగిపోయేటప్పటికి 110 రూపాయలు పెరిగిన విషయం వాస్తవం కాదా అని నిలదీశారు.గతంలో వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే పెట్రో డీజిల్ ధరలపై వ్యాట్ పెంచిన విషయాన్ని కుండబద్దలు కొట్టారు.అంతే కాకుండా ఆదనపు రోడ్డు సెస్సు,వ్యాట్ తో భారం మోపిన విషయాన్ని గుర్తు చేశారు.రోడ్డు సెస్సు వేసిన వ్యక్తి రాష్ట్రంలో రోడ్లు అద్వానంగా ఉన్న ఒక గుంతపైన మట్టి వేసిన దాఖలాలు కూడా లేవని ఎద్దేవా చేశారు.ఇటీవల పెరిగిన పెట్రోల్ డీజిల్ ధరల పెంపుపై వైయస్సార్సీపి నిరసనలను తీవ్రంగా తప్పుపట్టారు.అనంతరం రాష్ట్ర అధికార ప్రతినిధిని శాలువలు,పూలమాలలతో నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ సమావేశంలో రాజంపేట పార్ల మెంట్ ప్రధాన కార్యదర్శి పఠాన్ ఖాదర్ ఖాన్,ఉపాధ్యక్షులు పూసా చంద్ర మోహన్ రెడ్డి,అధికార ప్రతినిధులు ఎస్.ఎం రఫీ,విజయమ్మ,తలారి రాధమ్మ,టిడిపి పట్టణ అధ్యక్షుడు నాదెండ్ల అరుణ్ తేజ,ఆర్టీసీ 1,2 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు నాగూర్ వలి,సూదిళ్ల సుధాకర్,రాటకొండ మధుబాబు,మార్పురి నాగార్జున బాబు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుబ్రహ్మణ్యం రెడ్డి,మార్పురి రమేష్ చౌదరి,ఒంటికొండ వెంకటేష్,జి.వి నాయుడు,ప్రణవ్ రాయల్,అయూబ్ బాషా,బావాజాన్,ప్రభాకర్,పసుపులేటి శ్రీనివాసులు,పులి మహాలక్ష్మీలు తదితరులు పాల్గొన్నారు.

# మిట్స్ క్యాడెట్లకు ఎన్‌సీసీ ఎయిర్‌వింగ్‌పై అతిథి ఉపన్యాసం

## - హాజరైన తిరుపతి కమాండ్ ఆఫీసర్ కెప్టెన్ ఆర్.జె అత్రే





కురబలకోట (ప్రజా సీమ) : మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ నందు శుక్రవారం ఎన్‌సీసీ ఎయిర్‌వింగ్‌పై క్యాడెట్లకు ప్రత్యేక అవగాహన మరియు అతిథి ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 11 (ఆంధ్ర) ఎయిర్ స్క్వాడ్రన్ (టెక్నికల్),నేషనల్ క్యాడెట్ కాప్స్,తిరుపతి,కమాండ్ ఆఫీసర్,కెప్టెన్ ఆర్.జె అత్రే హాజరయ్యారు.ఇందులో భాగంగా మిట్స్ యూనివర్సిటీలో ప్రతిపాదించిన డ్రోన్ ల్యాబ్‌ను పరిశీలించిన ఆయన,ఎన్‌సీసీ క్యాడెట్లలో సాంకేతిక నైపుణ్యాలు మరియు ఆధునిక అభ్యాస అవకాశాలను ప్రోత్సహించే దిశగా మిట్స్ యూనివర్సిటీ యాజమాన్యం చేస్తున్న కృషిని అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌సీసీ ఎయిర్‌వింగ్ విద్యార్థులలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు,దేశభక్తి,ధైర్యసాహసాలు మరియు సమయపాలన వంటి మంచి గుణాలను పెంపొందిస్తుందని తెలిపారు.ముఖ్యంగా భారత వైమానిక దళం,రక్షణ రంగం మరియు ప్రభుత్వ సేవల్లో కెరీర్‌ను నిర్మించుకోవాలనుకునే విద్యార్థులకు ఎన్‌సీసీ ఎంతో ఉపయోగకరమని వివరించారు.ఎన్‌సీసీ ద్వారా విద్యార్థులకు శిక్షణా శిబిరాలు, పరేడ్‌లు, అడ్వెంచర్ కార్యక్రమాలు,విమానయానంపై ప్రాథమిక అవగాహనతో పాటు వ్యక్తిత్వ వికాస శిక్షణ కూడా లభిస్తుందని తెలిపారు.ఎన్‌సీసీ సర్టిఫికెట్లు కలిగిన విద్యార్థులకు భారత సైన్యం,నేవీ,ఎయిర్ ఫోర్స్ వంటి రక్షణ విభాగాలలో ప్రత్యేక అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ముఖ్యంగా 'సి' సర్టిఫికెట్ పొందిన క్యాడెట్లకు డిఫెన్స్ ఉద్యోగ నియామకాలలో అదనపు ప్రాధాన్యత,మార్కులు మరియు కొన్ని పోస్టులకు నేరుగా ఇంటర్వ్యూ అవకాశాలు ఉంటాయని వివరించారు. అంతేకాకుండా పోలీస్ శాఖ,పారామిలిటరీ దళాలు,సివిల్ సర్వీసులు, ప్రభుత్వ ఉద్యోగాలు మరియు ప్రైవేట్ రంగ సంస్థల్లో కూడా ఎన్‌సీసీ అనుభవం ఉన్న వారికి మంచి అవకాశాలు ఉంటాయని చెప్పారు.దేశ నిర్మాణంలో సాంకేతికత,ఆవిష్కరణలు మరియు నాయకత్వం కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొంటూ విద్యార్థులు తమ సాంకేతిక మరియు వ్యక్తిగత నైపుణ్యాలను నిరంతరం అభివృద్ధి చేసుకోవాలని ఆయన సూచించారు. వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్,ఎన్‌సీసీ ఎయిర్‌వింగ్ కేర్ టేకింగ్ ఆఫీసర్ చరణ్ కూచి,ఎన్‌సీసీ ఆఫీసర్ కెప్టెన్ నవీన్ కుమార్ మరియు క్యాడెట్స్ పాల్గొన్నారు.

# సత్వర సమస్యల పరిష్కారమే నియోజకవర్గ స్థాయి పీ జీ ఆర్ ఎస్ ల లక్ష్యం

## జిల్లా కలెక్టర్ విజయ సునీత



మార్కాపురం, మే 22 : సత్వరం సమస్యలను పరిష్కరించడమే నియోజకవర్గస్థాయి పీజీ ఆర్ఎస్ ల లక్ష్యమని జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత తెలిపారు. ప్రభుత్వం ఆదేశాల ప్రకారం పట్టణంలోని మాధవి గ్రాండ్ ఇన్ లో శుక్రవారం నియోజకవర్గస్థాయి పీజిఆర్ఎస్ కార్యక్రమం లో ఆమె ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నెల రోజుల సమయంలోనే అర్జీల పరిష్కారానికి చొరవ చూపుతామన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే చేయడం ద్వారా అర్జీలకు సరైన పరిష్కారం దొరుకుతుందన్నారు. ఆ దిశగా రెవిన్యూ అధికారులు ముందుకు పోవాలని ఆదేశించారు. ఒక మంచి లక్ష్యంతో చేపట్టిన నియోజకవర్గ స్థాయి పీజిఆర్ఎస్ కార్యక్రమాలను విజయవంతం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో మొత్తం 71 అర్జీలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. వీటిలో రెవెన్యూకు సంబంధించి 40, ఇతర సమస్యలపై 31 అర్జీలు వచ్చినట్లు వివరించారు.

# ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలి

## - వలసలకు వెళ్లొద్దు - ఎన్ఆర్జీఎస్ పీడీ వెంకటరత్నం



కలకడ (ప్రజా సీమ) : గ్రామీణ ప్రాంత ప్రజలు ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకుని గ్రామాల్లోనే ఉపాధి పొందాలని ఎన్ఆర్జీఎస్ పీడీ వెంకటరత్నం సూచించారు. కలకడ మండలంలో ఎంపీడీవో భాను ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉపాధి హామీ పనుల సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.గ్రామాల్లో పని అవకాశాలు అందుబాటులో ఉన్న నేపథ్యంలో ఎవరూ వలసలకు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు.ముఖ్యంగా ఋస్త్రవ ంవవనివతీం అందరూ తప్పనిసరిగా ఉపాధి పనులకు హాజరై కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగుపర్చుకోవాలని కోరారు.ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ద్వారా నిరంతరంగా పనులు కల్పిస్తూ కార్మికులకు అండగా నిలుస్తోందని తెలిపారు.ఉపాధి పనులకు సంబంధించిన బిల్లులు, వేతనాలు సకాలంలో కార్మికుల బ్యాంకు ఖాతాల్లో జమ అవుతున్నాయని స్పష్టం చేశారు.అందువల్ల ఎలాంటి అపోహలు లేకుండా కార్మికులు పనులకు హాజరుకావాలని సూచించారు.గ్రామాల్లో చేపడుతున్న చెరువుల పూడికతీత, మట్టి పనులు, రహదారుల అభివృద్ధి, మొక్కల పెంపకం, నీటి సంరక్షణ వంటి పనులు గ్రామాభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు.ఉపాధి హామీ పథకం కేవలం ఉ పాధి కల్పించడానికే కాకుండా గ్రామాల అభివృద్ధికి కూడా దోహదపడుతోందని అన్నారు. పనులు నిర్వహించే సమయంలో ప్రతి కార్మికుడు బాధ్యతతో వ్యవహరించి నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. పని నాణ్యత మెరుగ్గా ఉంటే గ్రామాలకు మరిన్ని అభివృద్ధి పనులు మంజూరు అయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు.అలాగే అధికారులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, సిబ్బంది పనుల పర్యవేక్షణను క్రమం తప్పకుండా నిర్వహించాలని ఆదేశించారు. గ్రామాల్లో ఉన్న ప్రతి అర్హుడైన కార్మికుడు ఉపాధి పనులను వినియోగించుకుని ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందాలని పీడీ వెంకటరత్నం కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, ఉపాధి సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

# విద్యుత్ పనుల్లో నాణ్యతపై రాజీ లేదు

## - విద్యుత్ రంగ అభివృద్ధి పనులపై సమీక్ష
## - రాష్ట్ర ఎనర్జీ మంత్రి గొట్టిపాటి రవికుమార్



కడప, మే 22( ప్రజా సీమ): కడపలోని హోటల్ హరిప్రియ లో గురువారం ఆంధ్రప్రదేశ్ దక్షిణ విద్యుత్ పంపిణీ సంస్థ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎనర్జీ మంత్రి గొట్టిపాటి రవికుమార్ జిల్లాలో జరుగుతున్న విద్యుత్ రంగ అభివృద్ధి పనుల పురోగతిని సమగ్రంగా సమీక్షించారు. ప్రజలకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ పనుల అమలులో వేగం, నాణ్యత రెండూ సమానంగా ఉండాలని స్పష్టం చేశారు. పనులు నిర్దిష్ట గడువులో నాణ్యతతో పూర్తి చేయాలని, జిల్లా యంత్రాంగం పనుల పురోగతి, నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ గృహాలకు జరుగుతున్న సోలార్ రూఫ్‌టాప్ ఇన్‌స్టాలేషన్ పనులను వేగంగా పూర్తి చేయాలని సూచిస్తూ, పనుల నాణ్యతను ప్రతిరోజూ పర్యవేక్షించాలని విద్యుత్ పంపిణీ సంస్థ అధికారులను ఆదేశించారు. రైతులకు పగటి పూట ఉచిత వ్యవసాయ విద్యుత్ సరఫరాను మరింత బలోపేతం చేసేందుకు ప్రధానమంత్రి కుసుమ్ పథకం అమలును వేగవంతం చేయాలని తెలిపారు. ఈ పథకం ద్వారా పంప్‌సెట్లకు సోలార్ ఆధారిత విద్యుత్ అందించడంతో రైతులకు నిరంతర, నాణ్యమైన విద్యుత్ లభిస్తుందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పరిశ్రమల అభివృద్ధికి కీలకమైన మూడు దశల 24 గంటల విద్యుత్ సరఫరా బలోపేతానికి సంస్కరించిన పంపిణీ రంగ పథకం కింద రూ.465.03 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. కారుణ్య నియామకాలపై ఏవైనా సమస్యలు ఉంటే వాటిని తక్షణమే పరిష్కరించాలని మంత్రి ఆదేశించారు. అర్హులైన కుటుంబాలకు ఆలస్యం లేకుండా న్యాయం జరిగేలా అధికారులు త్వరిత చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ ప్రమాదాల్లో మరణించిన కుటుంబాలకు పరిహారం చెల్లింపులు ఆలస్యం కాకుండా వెంటనే విడుదల చేయాలని, ఫీల్డ్ స్థాయిలో భద్రతా చర్యలను కఠినంగా అమలు చేయాలని తెలిపారు. లైన్‌మెన్, ఫీల్డ్ సిబ్బందికి భద్రతా పరికరాల వినియోగం తప్పనిసరి చేయాలని సూచించారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని కొత్త వ్యవసాయ విద్యుత్ సేవలను వేగంగా మంజూరు చేయాలని, అర్హులైన రైతులకు సేవలు అందించడంలో ఆలస్యం జరగకుండా సూపరింటెండింగ్ ఇంజినీర్లు, డివిజనల్ ఇంజినీర్లు, అసిస్టెంట్ ఇంజినీర్లు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రజల ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించి విద్యుత్ సరఫరా నాణ్యతను మరింత మెరుగుపరచాలని విద్యుత్ పంపిణీ సంస్థ అధికారులకు సూచించారు. అనంతరం విద్యుత్ ప్రసరణ సంస్థ అధికారులతో సమావేశమై పంపిణీ వ్యవస్థకు అవసరమైన పనులను ప్రాధాన్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో చీఫ్ ఇంజినీర్లు ఎస్. రమణ, కృష్ణ కుమార్, సూపరింటెండింగ్ ఇంజినీర్లు సోమా శ్రీనివాసులు, శ్రీరామచంద్రమూర్తి, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, గుత్తేదారులు పాల్గొన్నారు.

# శ్రీ శీతల గంగమ్మ అమ్మవారికి విశేష పూజలు



సిద్దవటం( ప్రజా సీమ) : మండలంలోని మాధవరం-1 గ్రామ పంచాయతీ పరిధిలోని పార్వతీపురం గ్రామంలో వెలసిన శ్రీ శీతల గంగమ్మ అమ్మవారికి శుక్రవారం విశేష పూజలు నిర్వహించారు. కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా ప్రసిద్ధి చెందిన అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆలయంలో ఉదయం నుంచే అర్చకులు అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు, ధూపదీప నైవేద్యాలు సమర్పించారు. ఈ పూజా కార్యక్రమాల్లో స్థానిక భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

PRGI Regd. No : APTEL/26/A0819
నేటిపత్రిక
ప్రజాసీమ
జాతీయ తెలుగుదినపత్రిక



# స్త్రీ శక్తి, మహిళా సాధికారతపై టిడిపికి చిత్తశుద్ధి లేదు : డా. తులసిరెడ్డి



వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ: స్త్రీ శక్తి, మహిళా సాధికారతపై టిడిపికి చిత్తశుద్ధి లేదని కాంగ్రెస్ సీనియర్ నేత డా. తులసిరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్త్రీ శక్తి థీమ్ తో మహానాడు నిర్వహించేందుకు టిడిపి నిర్ణయించడం హాస్యాస్పదమన్నారు. మహిళల పట్ల టిడిపి కపట ప్రేమ పలకపోస్తోందని, మహిళా సాధికారత పట్ల చిత్తశుద్ధి ఉన్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. ఆడబిడ్డ నిధి పథకం కూటమి సూపర్ సిక్స్ హామీల్లో ప్రధానమైన హామీ అని, 19-59 ఏళ్లు మధ్య వయసు ఉన్న ప్రతి ఆడబిడ్డకు నెలకు రూ.1500 లు ఆర్థిక సాయం చేస్తామని టిడిపి కూటమి హామీ ఇచ్చిందన్నారు. 23 నెలలు అయినప్పటికీ ఇంతవరకు ఆ హామీ అమలు చేయలేదన్నారు. ఇది ఆడబిడ్డలను నమ్మించి మోసగించడమే అవుతుందన్నారు. చిత్తశుద్ధి ఉంటే కనీసం మహానాడు లోపలనైనా, మహానాడు సందర్భంగా నైనా ఆడబిడ్డ నిధి పథకాన్ని అమలు చేయాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పాలనలో డ్వాక్రా మహిళలకు రూ.5 లక్షల వరకు వడ్డీ లేని రుణాల పథకం అమలైందన్నారు. గత వైకాపా పాలనలో రూ.3 లక్షల వరకు కుదించారని, తాము అధికారంలోకి వస్తే డ్వాక్రా సంఘాలకు రూ.10 లక్షల వరకు వడ్డీలేని రుణాల పథకాన్ని అమలు చేస్తామని కూటమి నేతలు హామీ ఇచ్చారన్నారు. ఇప్పటికి అమలు చేయలేదని, వడ్డీ భారంతో ఆర్థికంగా చితికిపోతున్నారని, గ్రామీణ బ్యాంక్ ల్లో 13 శాతం వడ్డీ, మిగతా బ్యాంకుల్లో 12 శాతం వడ్డీ ఉందని, ఆ వడ్డీలు చెల్లించలేక డ్వాక్రా మహిళలు రుణగ్రస్తులు అవుతున్నారన్నారు. స్త్రీ శక్తి పట్ల నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఆ పథకాన్ని పెండింగ్ బకాయిలతో సహా అమలు చేయాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు.

# సమస్యల రహిత పంచాయతీగా వెంకప్పకోట

## - అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ వెల్లడి
## - ఒక నెల - ఒక నియోజకవర్గం,నాలుగు సందర్శనల కార్యక్రమం






మదనపల్లె (ప్రజా సీమ) : వెంకప్పకోటను సమస్యల రహిత ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం మదనపల్లె మండలం,వెంకప్పకోట గ్రామంలో ఒక నెల,ఒక నియోజకవర్గం నాలుగు సందర్శనలు కార్యక్రమంలో జిల్లా కలెక్టరుతోపాటు జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ,సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణిలు పాల్గొని అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం,ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఒక నెల,ఒక నియోజకవర్గం,నాలుగు సందర్శనలు కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి నెల ఒక నియోజకవర్గంలోని ఒక గ్రామాన్ని ఎంపిక చేసి,నాలుగు విడతల్లో అధికారులు గ్రామాన్ని సందర్శిస్తూ ప్రజల సమస్యలను గుర్తించి,వాటికి శాశ్వత పరిష్కారం కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ నెల 7,8 తేదీలలో నిర్వహించిన కలెక్టర్ల సదస్సులో ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను రెవెన్యూ శాఖ,ఇతర శాఖలు ఎలా పరిష్కరిస్తున్నాయనే అంశంపై ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో విస్తృతంగా చర్చ జరిగినట్లు తెలిపారు. ఆ సదస్సులో వచ్చిన సూచనల మేరకు గ్రామస్థాయిలో సమస్యల పరిష్కారానికి ఈ ప్రత్యేక కార్యాచరణ రూపొందించ బడిందన్నారు. ఈ కార్యక్రమంలో మొదటి సందర్శనలో గ్రామంలోని సమస్యలను గుర్తించి నమోదు చేయడం,రెండు,మూడో సందర్శనలో వాటిని పరిష్కరించడం,నాలుగో విజిట్‌లో సంబంధిత ఉత్తర్వులు,పత్రాలు,ప్రొసీడింగ్స్ కాపీలను ప్రజలకు అందజేయడం జరుగుతుందని వివరించారు. గ్రామాల వారీగా ఈ విధానాన్ని అమలు చేస్తే భూవివాదాలు,రెవెన్యూ సమస్యలు,ఇతర పెండింగ్ అంశాలను సమగ్రంగా పరిష్కరించగలమని తెలిపారు. ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన ఉత్తర్వుల మేరకు జిల్లాలో తొలి కార్యక్రమాన్ని మదనపల్లి మండలం వెంకటప్పకోట గ్రామంలో ప్రారంభించినట్లు చెప్పారు. గ్రామ ప్రజలు కలెక్టరేట్ లేదా ఇతర ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా అధికారుల బృందమే గ్రామానికి వచ్చి సమస్యలను నమోదు చేసుకుంటుందని పేర్కొన్నారు. ఈ సదస్సులో భూసంబంధిత సమస్యలు,పట్టాదార్ పాస్ బుక్,సబ్ డివిజన్ లోపాలు,పేర్లలో పొరపాట్లు,వారసత్వ మ్యుటేషన్లు,22ఎ సమస్యలు,డాటెడ్ ల్యాండ్స్ సమస్యలు,గ్రామానికి సంబంధించిన సమస్యలు,తదితర అంశాలను నమోదు చేసి,వచ్చే మూడు వారాల్లోగా పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కావున గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. జేసి మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను సత్వరమే ప్రభుత్వ నియమ,నిబంధనల ప్రకారం పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని తెలిపారు. ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా చూడాలన్నారు. పంచాయతీరాజ్, విద్య,వైద్య,అగ్రికల్చర్, హార్టికల్చర్,గృహనిర్మాణం,డ్వామా,తదితర శాఖల్లో అధికారులు గ్రామంలో చేపడుతున్న పనులను పర్యవేక్షించి,పరిశీలించి సమస్యలకు పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యక్రమాన్ని అమలు చేస్తోందని సబ్ కలెక్టర్ వ్యాఖ్యానించారు. రెవెన్యూ, రహదారులు,పాఠశాలలు,అంగన్‌వాడీలు తదితర సమస్యలను ప్రజలు అధికారులకు తెలియజేయాలని సూచించారు. గ్రామాన్ని సందర్శిస్తూ సమస్యల పరిష్కార పురోగతిని సమీక్షించి,ప్రజల సహకారంతో వేంకప్పకోటను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ సందర్భంగా రెవెన్యూ - 25,పౌర సరఫరాలు - 1,రోడ్లు,భవనాల శాఖ - 1,ఏపీఎస్పీడీసీఎల్ - 1,ఇతర గ్రామ సమస్యలు - 3 వివిధ రకాల సమస్యలపై మొత్తంగా 31 అర్జీలను దరఖాస్తుదారులు సమర్పించారు. ఈ సమస్యలన్నీ నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మదనపల్లె డీటి వెంకటస్వామి,ఎంపీడీవో తాజ్ మస్రూర్,పంచాయతీరాజ్,వ్యవసాయ,విద్య,వైద్య,నీటిపారుదల,తదితర శాఖల మండల స్థాయి అధికారులు,సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# మేధావి ముసుగులో అసత్య ప్రచారం చేయడం సిగ్గుచేటు

## - జనసేన పార్టీ రాయలసీమ కో-కన్వీనర్ రామదాస్ చౌదరి ఆగ్రహం




మదనపల్లె (ప్రజా సీమ) : మేధావి ముసుగులో వైకాపా కోసం పని చేసే అజ్ఞాని ప్రొఫెసర్ నాగేశ్వరరావు అని జనసేన పార్టీ రాయలసీమ కో కన్వీనర్,మదనపల్లె నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ గంగారపు రామదాస్ చౌదరి విమర్శలు గుప్పించారు. మదనపల్లె నియోజకవర్గం కమ్మవీధిలో జనసేన పార్టీ కార్యాలయంలో రాయలసీమ కో-కన్వీనర్,మదనపల్లె ఇన్‌చార్జ్ గంగారపు రామదాస్ చౌదరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఏఎంసి చైర్మన్ జంగాల శివరామ్,సీనియర్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు జగదీష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రొఫెసర్ నాగేశ్వరరావు డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్,మంత్రి నాదెండ్ల మనోహర్ పైన చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రొఫెసర్ నాగేశ్వరరావు వ్యాఖ్యలపై సర్వత్రా విమర్శలు తలెత్తిన నేపథ్యంలో దిక్కుతోచని స్థితిలో వైకాపా కూలీ ప్రొఫెసర్ ముసుగులో అసత్యం వ్యాప్తి చేసే నాగేశ్వరరావు తన వ్యాఖ్యలు సమర్పించుకుంటూ మళ్లీ నోరుజారడం జరిగిందన్నారు. మంత్రి నాదెండ్ల మనోహర్,నాగేశ్వరరావుతో మాట్లడితే స్పీకరుగా ఉన్నపుడు నేను ఎమ్మెల్సీగా ఉన్నాను కాబట్టి నేను పశ్చాత్తాపడి నా మాటలు వెనక్కి తీసుకొంటున్నానని అనడం ఆయన అహంకారానికి నిదర్శనమన్నారు. తప్పును నిజాయితీని ఒప్పుకున్నట్లు కాదని,తప్పును సమర్పించుకున్నారని,ఇలాంటి వారికి తగిన విధంగా బుద్ధి చెప్పినప్పుడే వారిలోకి వస్తారన్నారు. జనసేన పార్టీ ఎపుడు ప్రజల కోసం ప్రజల శ్రేయస్సు కోసం,ఆంధ్రా రాష్ట్ర భవిష్యత్తు కోసం కూటమిలో కొనసాగుతు ఉందన్నారు. అసలు కూటమిని కలిపింది,కూటమి ఒప్పించింది నాయకుడు పవన్ కళ్యాణ్ అని,ఇప్పటికైనా వైసీపీ వారు తప్పు తెలుసుకొని నిజాయితీ రాజకీయాలు చేయాలన్నారు. అలాగే పులివెందులకి చెందిన పార్థసారథి బిటి కళాశాలలో డిబేట్ లో చెప్పినవన్ని కూడా అక్షర సత్యాలని ఇప్పటికైనా ప్రజలు నిజాలు తెలుసుకొని కూటమికి మద్దతు ఇస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి ఏఎంసి చైర్మన్ జంగాల శివరామ్,మండల రూరల్ అధ్యక్షులు రోణురు బాబు,టౌన్ ప్రెసిడెంట్ నాయని జగదీష్ బాబు,ఎం.ఎన్ చంద్ర శేఖర్ రెడ్డి,ఏఎంసి డైరెక్టర్ గడ్డం లక్ష్మీపతి,టౌన్ ఉపాధ్యక్షులు కొలిమి ప్రసాద్,టౌన్ ఉపాధ్యక్షులు పురం నగేష్,గూండాల రామచంద్ర,టౌన్ సెక్రెటరీ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న యువ నాయకులు ముబారక్ భాషా




కలకడ(ప్రజా సీమ) : కలకడ మండలానికి చెందిన యువ నాయకుడు ముబారక్ భాషా, ప్రముఖ యువ నాయకుడు పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అభిమానులు, పార్టీ కార్యకర్తలు ఘనంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జన్మదిన వేడుకల సందర్భంగా భారీ సంఖ్యలో అభిమానులు, పార్టీ కార్యకర్తలు, యువ నాయకులు పాల్గొని సందడి చేశారు. కేక్ కట్ చేసి సుధీర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముబారక్ భాషా యువతతో కలిసి ఉత్సాహంగా పాల్గొని అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ముబారక్ భాషా మాట్లాడుతూ, యువత కోసం నిరంతరం కృషి చేస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి ముందుండే నాయకుడు సుధీర్ రెడ్డి అని కొనియాడారు. ప్రజాసేవ పట్ల ఆయనకు ఉన్న నిబద్ధత యువతకు ఆదర్శమని అన్నారు. నాయకత్వ లక్షణాలతో ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుకున్న సుధీర్ రెడ్డి మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. కలకడ మండలంలో యువతను ఒక తాటిపైకి తీసుకువచ్చి సామాజిక కార్యక్రమాల్లో ముందుండే వ్యక్తిగా ముబారక్ భాషా గుర్తింపు పొందుతున్నారు. పలు సేవా కార్యక్రమాలు, యువజన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. ఈ జన్మదిన వేడుకల్లో ఆయన పాల్గొనడం కార్యక్రమానికి మరింత ఉత్సాహాన్ని తీసుకువచ్చిందని పలువురు అభిప్రాయపడ్డారు.

# మదనపల్లెలో వైభవంగా ప్రారంభమైన మహాభారతం

## - సకల కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు బిజెపి వెంకటేష్ వెల్లడి





మదనపల్లె (ప్రజా సీమ) : అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లె పట్టణం,కదిరి రోడ్డులోని భారతం మైదానం నందు గురువారం రాత్రి మహాభారతం అట్టహాసంగా ప్రారంభమైంది.

ఈ సందర్భంగా మహాభారతం నిర్వహకులు,అన్నమయ్య జిల్లా సకల కళాకారుల సంఘం అధ్యక్షులు బిజెపి వెంకటేష్ మాట్లాడుతూ గత 19 సంవత్సరాలుగా మహాభారతాన్ని దిగ్విజయంగా నిర్వహిస్తున్నామని,అదే స్ఫూర్తితో ఈ ఏడాది 20వ వార్షికోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. జూన్ 7వ తేదీ వరకు మధ్యాహ్నం రెండు గంటల నుండి హరికథ,రాత్రి 9 గంటల నుండి నాటకం జరుగుతుందన్నారు. ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది అక్షర స్టడీ సెంటర్ డైరెక్టర్ హరిప్రసాద్,చేనేత విభాగం నాయకులు రామారావు కాలనీ పురం సహదేవ,మండిపల్లి మధుసూదన్ రెడ్డి,ఉప్పు ఆంజనేయులు,కుర్ర ప్రతాప్ తదితరులు తమ సహకారాన్ని అందిస్తున్నారని తెలిపారు. కావున ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి మహాభారతాన్ని తిలకించి శ్రీకృష్ణ పరమాత్ముని కృపాకటాక్షలకు పాత్రులు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

# చిత్తూరు రైల్వే స్టేషన్ ఆధునికీకరణ పనులపై ఎంపీ సమీక్ష



చిత్తూరు (ప్రజాసీమ): చిత్తూరు రైల్వే స్టేషన్ను ఆధునిక హంగులతో అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలిపారు. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద జరుగుతున్న ఆధునికీకరణ పనులను శుక్రవారం పరిశీలించిన ఆయన పనులను నాణ్యతతో పాటు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని రైల్వే అధికారులను ఆదేశించారు. స్టేషన్‌లో జరుగుతున్న పనుల పురోగతిని సమీక్షించిన ఎంపీ జాప్యాలకు కారణాలపై అధికారులను ప్రశ్నించారు. రైల్వే అధికారులు, కాంట్రాక్టర్లు సమన్వయంతో పనిచేసి ఆలస్యం లేకుండా పనులు పూర్తి చేయాలని సూచించారు. ఆధునికీకరణలో భాగంగా విశాలమైన స్టేషన్ భవనం, భారీ పార్కింగ్ స్థలం, అప్రోచ్ రోడ్లు, ఆధునిక గ్రానైట్ ఫ్లోరింగ్, లిఫ్టులు, కోచ్ ఇండికేషన్ బోర్డులు, మెరుగైన సైనేజ్ వంటి సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. చిత్తూరు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అన్ని రైళ్లను చిత్తూరు స్టేషన్‌లో ఆపేలా కృషి చేస్తున్నానని ఎంపీ వెల్లడించారు. అలాగే చిత్తూరు మీదుగా సాగే 104 కిలోమీటర్ల సింగిల్ లైన్ డబ్లింగ్ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం రూ.1,332 కోట్లు మంజూరు చేసిందని, ఈ పనులు పూర్తయితే జిల్లా పారిశ్రామికంగా, రవాణా పరంగా మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.

# సదుంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రత్యేక అవగాహన కార్యక్రమం

**- హాజరైన మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి**

**- పాల్గొన్న వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహ్మద్**





మదనపల్లె (ప్రజా సీమ) : వైఎస్ఆర్సిపి అధిష్టానవర్గం సూచనల మేరకు రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా బూత్ లెవెల్ ఏజెంట్లకు (బీఎల్ఏ) స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్)పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని గురువారం చిత్తూరు జిల్లా,సదుం మండలం ఎర్రాతివారిపల్లెలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం పార్టీ రీజినల్ కో-ఆర్డినేటర్ మరియు పుంగనూరు శాసనసభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.ఇందులో భాగంగా నిర్వహించిన సమావేశంలో బూత్ లెవెల్ ఏజెంట్లకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఓటరు జాబితాసవరణ ప్రక్రియ,ఓటర్ల వివరాల ధృవీకరణ, కొత్త ఓటర్ల నమోదు,తొలగింపులు మరియు మార్పులు వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు.ప్రతి బూత్ స్థాయిలో పార్టీ బలోపేతానికి బీఎల్ఏల పాత్ర ఎంతో కీలకమని బీఎల్ఓలతో కలసి అప్రమత్తంగా పనిచేసి వాస్తవ ఓటర్లు తమ ఓటును కోల్పోకుండా చూడాలని నాయకులు పేర్కొన్నారు.ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటరు జాబితా సక్రమత అత్యంత ముఖ్యమని,అందుకోసం ప్రతి కార్యకర్త అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. శాసన సభ్యులు పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి,మాజీ పార్లమెంట్ సభ్యులు రెడ్డెప్ప,మాజీ శాసనసభ్యులు భూమన కరుణాకర్ రెడ్డి,చింతల రామచంద్రారెడ్డి,మదనపల్లె వైఎస్ఆర్సిపి సమన్వయకర్త ఎస్.నిసార్ అహమద్,పరిశీలకులు రాజశేఖర్ రెడ్డి,అనీషా రెడ్డి,జింకాచలపతి తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణులకు మార్గదర్శకంగా నిలిచే విధంగా ఈ అవగాహన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.

# వైద్యశాఖలో పాత వాహనాల వేలానికి నిర్ణయం



కడప మే 22 (ప్రజాసీమ): జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డా. నాగరాజు అధ్యక్షతన రాష్ట్ర ఆరోగ్య రవాణా కార్యాలయానికి చెందిన పాత వాహనాలపై జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లాలో వినియోగానికి అనర్హంగా మారిన 7 పాత వాహనాలను ఈ నెల 30న వేలం వేయాలని కమిటీ నిర్ణయించింది.గుర్తింపు పొందిన వేలంపాటదారులు కనీస రుసుము చెల్లించి కొనుగోలు వెబ్‌సైట్ రి(ష్ట్రజూం://నిశీఅబస్త్రశీశ్రీబ.ఖజూ.స్త్రశీజ.అఅ?బ్ఎబింశీబతీషెవ=ఎష్ఠ్రఫ్స్త్రజ్.ఎశీఎ) ద్వారా వేలంలో పాల్గొనవచ్చని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి తెలిపారు. సమావేశంలో జిల్లా వైద్యశాఖ పరిపాలనాధికారి విజయభాస్కర్, మోటారు వాహనాల ఇన్‌స్పెక్టర్ ఇస్మాయిల్ ఖాన్, సహాయ రవాణా అధికారి జి.వి. రఘునాధ వర్మ, ఆర్టీసీ చీఫ్ మెకానికల్ ఇంజనీర్ ధీలేశ్వరరావు, సర్వీస్ ఇంజనీర్ మురళీకృష్ణ పాల్గొన్నారు.

# మదనపల్లెలో 250 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడాలి

**- జిల్లా కలెక్టర్‌కు బహుజన యువసేన నాయకుల వినతి**





మదనపల్లె (ప్రజా సీమ) : మండలంలోని వెంకప్పకోటలో శుక్రవారం జరిగిన గ్రామసభలో జిల్లా కలెక్టర్‌కు బీవైఎస్ అధ్యక్షులు పునీత్ కుమార్ వినతిపత్రం అందజేశారు.గతంలో ఆర్డిఓ శివారెడ్డి చేసిన సర్వే రికార్డుల ఆధారంగా రీ-సర్వే చేపట్టాలని డిమాండ్ జిల్లా కేంద్ర అధికారిక అవసరాలకు భూమిని కేటాయించాలని కోరిక మదనపల్లి పట్టణ పరిధిలోని వై జంక్షన్ (వై - జంక్షన్) నుండి అన్నమయ్య సర్కిల్ మరియు వెంకప్పకోట పరిసర ప్రాంతాలలో ఉన్న సుమారు 250 ఎకరాల విలువైన ప్రభుత్వ డీకేటీ భూమిని భూబకాసురుల అక్రమ ఆక్రమణల నుండి సంరక్షించాలని బహుజన యువసేన (బీవైఎస్) వ్యవస్థాపక అధ్యక్షులు పునీత్ కుమార్ డిమాండ్ చేశారు. వెంకప్పకోటలో నిర్వహించిన గ్రామసభలో ఆయన అన్నమయ్య జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేటుని కలిసి ఈ మేరకు ఒక సమగ్ర వినతిపత్రాన్ని సమర్పించారు.?ఈ సందర్భంగా పునీత్ కుమార్ మాట్లాడుతూ మదనపల్లి శరవేగంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో స్థానిక అక్రమార్కులు,భూస్వాములు ఈ భారీ ప్రభుత్వ భూమిపై కన్నువేసి ఇప్పటికే చాలా భాగాన్ని కబ్జా చేశారని,మిగిలిన భూమిని కూడా ఆక్రమించుకోవడానికి జోరుగా ప్రయత్నాలు సాగిస్తున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.?గతంలో మదనపల్లి (ఆర్డిఓ)గా పనిచేసిన శివారెడ్డి కాలంలోనే ఈ భూమిపై పూర్తిస్థాయి సర్వే జరిగిందని,దానికి సంబంధించిన అధికారిక తెలుగు నివేదికలు,రికార్డులు రెవెన్యూ శాఖ వద్ద సిద్ధంగా ఉన్నాయని ఆయన గుర్తు చేశారు.గతంలో ఆర్డిఓ శివారెడ్డి రికార్డుల ఆధారంగా తక్షణమే సదరు 250 ఎకరాల భూమిపై సమగ్ర రీ-సర్వే నిర్వహించాలి,ప్రభుత్వ భూమి హద్దులను ఖచ్చితంగా గుర్తించి,అక్కడ ప్రభుత్వ హెచ్చరిక బోర్డులు నాటడంతో పాటు చుట్టూ రక్షణ గోడ లేదా ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలి,భూ కబ్జాదారులు,వారికి సహకరిస్తున్న వారిపై ల్యాండ్ గ్రాబ్బింగ్ మరియు గుండా యాక్ట్ కింద కఠిన కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.భవిష్యత్తులో మదనపల్లి జిల్లా కేంద్ర అధికారిక అవసరాల (కలెక్టరేట్,కోర్టులు,పోలీస్ ప్రధాన కార్యాలయాలు వంటి ప్రభుత్వ భవనాల) నిమిత్తం ఈ స్థలాన్ని పూర్తిగా రిజర్వ్ చేయాలన్నారు.?భవిష్యత్తులో ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి ఇంతటి అనువైన భారీభూమి దొరకడం అసాధ్యమని,కాబట్టి ప్రజా ఆస్తి అయిన ఈ స్థలాన్ని కాపాడటానికి జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి రెవెన్యూ అధికారులను ఆదేశించాలని పునీత్ కుమార్ ఈ పత్రికా ప్రకటన ద్వారా కోరారు.

# వేలాదిమంది కార్మికులకు జీవనోపాధి కల్పిస్తున్న ఎంప్రదా కంపెనీపై అసత్య ఆరోపణలు మానుకోవాలి

**ముక్తకంఠంతో ఖండించిన కార్మికులు,ట్రాన్స్పోర్ట్, మిషన్ల యాజమాన్యాలు**






రైల్వే కోడూరు ( ప్రజా సీమ )తిరుపతి జిల్లా ఓబులవారి పల్లె మంగంపేట లో నడుస్తున్న మిషన్, లారీ యజమానులపై కొందరు స్వార్థ ప్రయోజనాల కోసం పరోక్ష ఆరోపణలు చేయడం తీవ్రంగా ఖండించాల్సిన విషయమని, రాజకీయాల కోసం కార్మికుల పొట్ట కొట్టాలని చూస్తే సహించేది లేదని స్థానిక మిషన్, లారీ యజమానులు, కార్మికులు తేల్చిచెప్పారు. గురువారం నాడు మంగంపేట లో నిర్వహించిన చలో ఏపీఎండీసీ కార్యక్రమంలో భాగంగా జరిగిన సమావేశంలో కొందరు బయటి వక్తలు ఒక ఎక్స్పోర్ట్ కంపెనీని లక్ష్యంగా చేసుకుని చేసిన ఆరోపణలను వారు తీవ్రంగా ఖండించారు. పారిశ్రామిక సంస్థకు ఏపీఎండీసీ స్టాక్ యార్డులో ఒక్క లోడింగ్ మిషన్ కానీ, ఒక్క లోకల్ టిప్పర్ లారీ కానీ సొంతంగా లేవని, ప్రస్తుతం అక్కడ నడుస్తున్న 52 లోడింగ్ మిషన్లు, లారీలు పూర్తిగా స్థానిక గ్రామస్తులవేనని వారు స్పష్టం చేశారు. కంపెనీపై నెడుతున్న నిందలు వాస్తవానికి మంగంపేట గ్రామానికి చెందిన వందలాది కార్మిక కుటుంబాల జీవనోపాధిపై జరుగుతున్న పరోక్ష దాడేనని ఆవేదన వ్యక్తం చేశారు.

ఏపీఎండీసీ నిబంధనలు, అధికారుల పర్యవేక్షణ, సీసీ కెమెరాల నిఘా, ఏపీ ఎస్పీఎఫ్ భద్రతా సిబ్బంది సమక్షంలోనే లోడింగ్ ప్రక్రియ అంతా పారదర్శకంగా జరుగుతోందని, తాము కేవలం కూలి, రవాణా సేవలు మాత్రమే అందిస్తున్నామని వివరించారు. నిన్నటి వేదికపై ఆరోపణలు చేస్తూ చప్పట్లు కొట్టిన వారిలో కొందరి మిషన్లు, లారీలు కూడా అదే సంస్థలో నడుస్తున్నాయనేది బహిరంగ రహస్యమని, ఒకవైపు ఉపాధి పొందుతూ మరోవైపు బురదజల్లడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని మండిపడ్డారు. ఆధారాలు లేకుండా తప్పుడు ఆరోపణలు చేస్తే పరువు నష్టం దావాలతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్థానిక ప్రజల జీవనోపాధితో రాజకీయాలు చేయడం మానుకోవాలని కార్మిక సంఘ నాయకుడు సూరి యాదవ్ హితవు పలికారు. మంగంపేట టీడీపీ సీనియర్ నాయకుడు, మిల్లు యజమాని కల్లా చలపతి మాట్లాడుతూ ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే విధంగా కొంతమంది అసత్య ప్రచారాలు చేస్తున్నారని, ఇలాంటి బురదజల్లే కార్యక్రమాలకు పాల్పడితే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం కేకేఆర్ ట్రాన్స్పోర్ట్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ బయట వ్యక్తులు కొంతమంది తమ ఉనికి కాపాడుకునేందుకు నిజాయితీగా నిక్కచ్చిగా విధులు నిర్వహిస్తున్న ఏపీఎస్పీఎఫ్ అధికారులు యంత్రాల నిర్వాహకులపై అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. ప్రజా వేదికలపై వాస్తవాలను తెలుసుకోకుండా నిరాధారమైన ఆరోపణలు చేయడం ద్వంద వైఖరికి నిదర్శనం అన్నారు. సొంతంగా మిల్లులు లేకపోయినా కొంతమంది దళారులుగా మారి ఏపీఎండీసీ నుంచి రాయిని కొనుగోలు చేసి, అధిక ధరలకు మిల్లులకు అమ్ముకుంటూ బడా బాబులు సిండికేట్గా అక్రమార్జనకు పాల్పడుతున్నారని వెంకట్ రెడ్డి ఆరోపించారు. వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్న కంపెనీలపై, లారీ ట్రాన్స్పోర్టర్లపై, కార్మికులపై అసత్య ఆరోపణలు చేయడం దుశ్చర్య అని ధ్వజమెత్తారు. కోర్టులో వున్న విషయం పై ఎలా మాట్లాడతారని ,ఆధారాలతో మీడియా సమక్షంలో నీరూంపల్లి ఆంజనేయ స్వామి గుడిలో చర్చకు సిద్ధం కావాలని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘ నాయకుడు సూరి యాదవ్ సహా వివిధ కంపెనీల్లో పనిచేస్తున్న వందలాది మంది కార్మికులు పాల్గొన్నారు.

# సీఎం బలిజిపల్లిలో పండుగలా 'ఎస్వీఎస్' అధినేత నరసింహా జన్మదిన వేడుకలు



రైల్వే కోడూరు మే 22 (ప్రజా సీమ ):ఎస్వీఎస్ గ్రూప్స్ అధినేత ఎలిశెట్టి నరసింహ పుట్టినరోజు వేడుకలు ఆయన స్వగ్రామమైన సీఎం బలిజిపల్లిలోని నివాసంలో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన నివాసం బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషుల రాకతో కోలాహలంగా మారింది. అభిమానులు, ఎస్వీఎస్ యూత్ సభ్యులు భారీ కేక్‌ను సిద్ధం చేసి నరసింహ సమక్షంలో కట్ చేయించి, మిఠాయిలు తినిపించి ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు. డప్పు వాయిద్యాల నడుమ, బాణసంచా కాలుస్తూ అభిమానులు చేసిన సందడి గ్రామంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం నరసింహను శాలువాతో ఘనంగా సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. వేడుకలకు విచ్చేసిన స్నేహితులకు, బంధువులకు, గ్రామ ప్రజలకు ఆయన నివాసం వద్దే ప్రత్యేకంగా ఆత్మీయ విందు ఏర్పాటు చేశారు. ఈ వేడుకల్లో ఏలిశెట్టి శ్రీనివాసులు, నారాయణ, పార్ల కిరణ్, మంకు చిట్టిబాబు, టీచర్ ఆదినారాయణ రెడ్డి, గూని పాటి వేణుగోపాల్ ,పోలీ శ్రీధర్ రెడ్డి, అక్కంగారి శంకరయ్య, హనుమంతు, సునీల్, హరీష్ ఆముదాలమణి, ప్రసాద్, సానేపల్లి ప్రసాద్, లావులూరి వాసుతో పాటు మంగంపేట, సంజీవపురం, ఎల్లాయిపల్లి, కొర్లకుంట, ముక్కావారిపల్లి ప్రాంతాలకు చెందిన ఎస్వీఎస్ యూత్ సభ్యులు, బంధువులు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొని నరసింహకు జన్మదిన శుభాకాంక్షలు అందజేశారు.

# పెద్దిరెడ్డి కుటుంబంలో యువకెరటం సుధీర్ రెడ్డి

**- వైకాపా యువ నాయకుడు ముబారక్ బాషా ప్రశంసలు**



మదనపల్లె (ప్రజా సీమ) : రాజకీయాల్లో అత్యంత ప్రజాదరణ కలిగిన పెద్దిరెడ్డి కుటుంబంలో పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి యువ కెరటమని కలకడ మండలం యువ నాయకుడు ముబారక్ బాషా పేర్కొన్నారు.శుక్రవారం పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.ఇందులో భాగంగా అభిమానులు,పార్టీ కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముబారక్ బాషా యువతతో కలిసి ఉత్సాహంగా పాల్గొని అందరినీ ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా ముబారక్ భాషా మాట్లాడుతూ యువత ప్రయోజనాల కోసం నిరంతరం కృషి చేస్తూ,ప్రజా సమస్యల పరిష్కారానికై అహర్నిశలు శ్రమిస్తున్న నాయకుడు సుధీర్ రెడ్డి అని కొనియాడారు.ప్రజాసేవ పట్ల ఆయనకు ఉన్న నిబద్ధత,అంకితభావం యువతకు ఆదర్శమన్నారు.మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిల నుండి రాజకీయ వారసత్వాన్ని పునికి పుచ్చుకున్న సుధీర్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.కలకడ మండలంలో యువతను ఒక తాటిపైకి తీసుకువచ్చి సామాజిక కార్యక్రమాల్లో ముందు వరుసలో ఉంటూ పెద్దిరెడ్డి కుటుంబానికి అత్యంత సన్నిహితుడిగా ముబారక్ బాషా గుర్తింపు తెచ్చుకున్నారని పలువురు ప్రశంసించారు.

ప్రజాసీమ
PRGI Regd. No : APTEL/26/A0819
జాతీయ తెలుగు దినపత్రిక



# అనివార పరిస్థితుల్లో సామాజికంగా ముస్లింల పాత్ర ఎలా ఉండాలి?



ప్రొద్దుటూరు( ప్రజా సీమ ): సమాజంలో కొన్ని సందర్భాల్లో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడతాయి. అప్పుడు నిజంగా ప్రజలకు ఉపయోగపడే విద్య, ఉపాధి, ఆరోగ్యం, అభివృద్ధి వంటి అంశాలు వెనుకబడిపోతాయని తెలుగుదేశం పార్టీ కడప జిల్లా మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్పీ మహబూబ్ హుస్సేన్ తెలిపారు. ప్రొద్దుటూరులో ఆయన మీడియాతో మాట్లాడుతూ భావోద్వేగాలను రెచ్చగొట్టే విషయాలు ముందుకు వస్తాయని, అలాంటి సందర్భాల్లో ఒక బాధ్యతగల ముస్లిం ఎలా స్పందించాలి అనేది చాలా ముఖ్యమైన ప్రశ్న అన్నారు. “ఉన్మాదానికి సమాధానం ఉన్మాదం కాదు సహనం, వివేకం, శాంతి.” కలిగి ఉండాలనేది ఇస్లాం సందేశం అనేది మరువకూడదన్నారు. ఈ దేశంలో మెజారిటీ హిందూ సోదరులకు ముస్లింలపై ద్వేషం ఉండదు. కొందరు ఆవేశపూరిత వ్యక్తుల చర్యల వల్ల సమాజాల మధ్య దూరం పెరుగుతుంది. అలాంటి సమయంలో ముస్లింల బాధ్యత మరింత పెరుగుతుంది. మన ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) పొరుగువారి హక్కులు, ఇతరుల మనోభావాల గౌరవం, సామాజిక బాధ్యత దేశభక్తి గురించి ఎన్నో సందర్భాల్లో బోధించారు. ఖుర్బానీ ఒక పవిత్రమైన ఆరాధన. అది కేవలం జంతువు బలి కాదు త్యాగం, విధేయత, అల్లాహ్ ఆజ్ఞకు సమర్పణ అనే భావన. ఖుర్బానీ గురించి ఖుర్ఆన్‌లో “కచ్చితంగా ఆవునే ఇవ్వాలి” అని ఎక్కడా చెప్పలేదు. “అల్లాహ్‌కి వాటి మాంసమో, రక్తమో చేరదు. మీ తక్వా (దైవభీతి) మాత్రమే ఆయనకు చేరుతుంది.”

--- ఖురాన్ 22:37

అలాగే ప్రవక్త హదీస్‌ల ప్రకారం:

ఒక మేక / గొర్రె --- ఒక కుటుంబానికి సరిపోతుంది

ఒక ఆవు --- ఏడుగురు కలిసి ఖుర్బానీ చేయవచ్చు

ఒక ఒంటె --- ఏడుగురు కలిసి చేయవచ్చు అంటే ఆవు ఇవ్వడం అనుమతించబడింది, కానీ అది తప్పనిసరి కాదు. ఖుర్బానీ యొక్క అసలు ఉద్దేశ్యం:

అల్లాహ్‌కు విధేయత చూపడం

త్యాగ భావన నేర్చుకోవడం

పేదలకు మాంసం పంచడం

ఖుర్ఆన్‌లో అల్లాహ్ ఇలా చెబుతున్నాడు:

“అల్లాహ్‌కి వాటి మాంసమో, రక్తమో చేరదు. మీ తక్వా (దైవభీతి) మాత్రమే ఆయనకు చేరుతుంది.” ఖురాన్ 22:37

అందువల్ల, ఇస్లాంలో “ఆవునే ఖుర్బానీ ఇవ్వాలి” అనే నియమం లేదు. సామర్థ్యానికి, ప్రాంతపు పరిస్థితులకు, షరీఅత్ అనుమతించిన పశువులలో ఏదైనా ఇవ్వవచ్చు.

అయితే ఒక సమాజం పవిత్రంగా భావించే అంశం మరొక సమాజానికి బాధ కలిగిస్తే, అక్కడ వివేకం అవసరం. ఇస్లాం ఎప్పుడూ సమాజంలో శాంతి, పరస్పర గౌరవం, సహజీవనాన్ని ప్రోత్సహిస్తుంది. మన దేశంలో గోవును అనేక హిందూ సోదరులు గోమాతగా భావిస్తారు. వారి భావోద్వేగాలను అవమానించడం ద్వారా ముస్లింలకు ఎలాంటి లాభం లేదు. అదే విధంగా ముస్లింల మతాచారాలను అవగాహన లేకుండా తప్పుగా చూపించడం కూడా సరైంది కాదు.

అందుకే ఈ అంశాల్లో పరస్పర అవగాహన, సంభాషణ, బాధ్యతాయుతమైన మాట చాలా అవసరం. ఈ సమయంలో ముస్లిం మేధావులు, మౌల్వీలు, సామాజిక నాయకులు, సంస్థలు సమాజానికి సరైన దిశ చూపాలి. మసీదుల్లో ద్వేషం కాదు బాధ్యత గురించి మాట్లాడాలి. సోషల్ మీడియాలో వాదనలు కాదు సమాజ శాంతి గురించి చర్చించాలి.

ఎవరినైనా రెచ్చగొట్టే పోస్టులు కాదు సహజీవనాన్ని బలపరిచే సందేశాలు పంచాలి. మనకు గుర్తుండాల్సిన విషయం ఏమిటంటే మతం మనిషిని మంచివాడిగా మార్చాలి గానీ, మనిషిని మరో మనిషికి శత్రువుగా మార్చకూడదు. ఈ దేశం అందరిదీ. ఇక్కడ హిందూ, ముస్లిం, సిక్కు, క్రైస్తవుడు కలిసి జీవించాలి. అందుకే ముస్లింల పాత్ర కేవలం తమ మతాన్ని ఆచరించడం మాత్రమే కాదు

సమాజంలో శాంతిని కాపాడటం, అపోహలను తొలగించడం, ఇతరుల భావోద్వేగాలను గౌరవించడం కూడా. సహనం బలహీనత కాదు. సమాజ శాంతి కోసం కొంత వెనక్కు తగ్గడం ఓటమి కాదు. అది దూరదృష్టి బాధ్యత నిజమైన ఇస్లామీయ సంస్కారం. ఇతరులతో ఉత్తమంగా ప్రవర్తించేవారే, మీలో ఉత్తములు”అన్నదే ఇస్లాం సందేశం అని తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేయడమే ప్రజా దర్బార్ లక్ష్యం

## - కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి



రైల్వే కోడూరు (ప్రజా సీమ ): తిరుపతి జిల్లా రైల్వే కోడూరు మండల పరిధిలోని స్థానిక రాఘవ రాజుపురం పంచాయతీలో ఉన్న రైల్వే కోడూరు టిడిపి నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో లిరైల్వే కోడూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మరియు కూడా చైర్మన్ గౌరవనీయులు ముక్కా రూపానంద రెడ్డి. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజా దర్బార్ కార్యక్రమం శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ఉదయం 10 గంటలనుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా ఐదు మండలాల్లోని తమ సమస్యలను విన్నవించుకోవడం కోసం పార్టీ కార్యాలయం చేరుకొని గౌరవనీయులు ముక్కా రూపానంద రెడ్డి కి వినతి పత్ర రూపంలో అందజేయడం జరిగింది. ఇందులో ముఖ్యంగా రెవెన్యూ మరియు విద్యుత్ శాఖకు సంబంధించి సమస్యలు ఉత్పన్నం కాగా వాటిని చరవాణి ద్వారా సంబంధిత అధికారులతో మాట్లాడి బాధితుల సమస్యలను సాధ్యమైన మేర వారి సమస్యలకు పరిష్కారం చూపాలని అధికారులకు రూపానంద రెడ్డి చెప్పడం జరిగింది. ప్రజా సమస్యలపై స్పందిస్తూ ప్రజాసంక్షేమం అభివృద్ధి కొరకు పాటుపడుతున్న ప్రజా నాయకుడి యొక్క దృక్పథాన్ని చూసి అర్జీదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూలి గత ఎన్నో నెలలుగా ప్రతి వారం ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ఈ శుక్రవారం కూడా నిర్వహించడం జరిగిందని ఇక్కడ ప్రజలు తమ సమస్యలను విన్నవించుకోవడం కోసం రావడం జరుగుతుందని వారి యొక్క సమస్యలను పరిష్కరించే దిశగా సంబంధిత అధికార యంత్రాంగంతో మాట్లాడి త్వరితగతిన పరిష్కారం చేయాలని తెలపడం జరుగుతుందని తెలియజేస్తూ, ముఖ్యంగా రెవెన్యూ, విద్యుత్ శాఖ, పోలీస్ శాఖ మరియు జలవనరుల శాఖకు సంబంధించి ఫిర్యాదులు రావడంతో వాటన్నిటిని కూడా కూలంకషంగా చర్చించి న్యాయపరమైనటువంటి చర్యలు చేపట్టాలని రైల్వేకోడూరు నియోజకవర్గంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎటువంటి సమస్య ఉన్నా కూడా ఏ శాఖలో సమస్య ఉత్పన్నమవుతుందో ఆ సమస్యకు సంబంధించి అధికారి కచ్చితంగా ప్రజలకు అండగా నిలబడి సమస్యను పరిష్కరించాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చదువుతోపాటు యువత క్రీడాలపై దృష్టి పెట్టాలి

## -గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

గుడివాడ మే 22: చదువుతో పాటుగా నేటి యువతరం క్రీడలపై దృష్టి సారించి రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలనీ గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గుడివాడలో క్రీడాకారులను ప్రోత్సహించాలనే తలంపుతో అన్న నందమూరి తారక రామారావు ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ స్టేడియంను పరిపూర్ణంగా అభివృద్ధి చేసే దిశగా అడుగులు వేస్తున్నామని శాసనసభ్యులు వెనిగండ్ల రాము తెలిపారు. శుక్రవారం ఎన్టీఆర్ ఇండోర్ స్టేడియంలో నూతనంగా నిర్మించిన షటిల్ కోర్టును ఎమ్మెల్యే రాము ప్రారంభించారు. అనంతరం కాసేపు క్రీడాకారులతో కలిసి షటిల్ ఆడుతూ ఎమ్మెల్యే రాము వారిని ఉత్సాహపరిచారు. నాణ్యమైన కోర్టు నిర్మించిన స్టేడియం కమిటీని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ రాష్ట్రంలో క్రీడల అభివృద్ధి, క్రీడాకారుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తోందన్నారు. ఎన్టీఆర్ స్టేడియాన్ని అన్ని హంగులతో తీర్చిదిద్ది జాతీయ స్థాయి క్రీడాకారులను తయారు చేస్తున్నామన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించేలా పలు చర్యలు తీసుకుంటున్నామన్నారు స్టేడియం సంయుక్త కార్యదర్శి యలవర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ శాసనసభ్యులు రాము సూచనల మేరకు త్వరలోనే రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి షటిల్ టోర్నమెంటును గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం ఆధ్వర్యంలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్,సన్నటి అద్ స్టేడియం జాయింట్ సెక్రటరీ రంగ ప్రసాద్,,టిడిపి నాయకులు చేకూరు జగన్మోహనరావు, గోకవరపు సునీల్, యార్లగడ్డ సుధారాణి, రామదేని వేణు,బొంబాయి శ్రీను,సయ్యద్ జబీన్, నిరంజన్, శైలజ, క్రీడాకారులు, కోచ్ లు పాల్గొన్నారు.

# సబ్ కలెక్టర్ కార్యాలయంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం

## - హాజరైన వైకాపా మేధావుల ఫోరమ్ రాష్ట్ర కార్యదర్శి వి.ఎస్.రెడ్డి




మదనపల్లె (ప్రజా సీమ) : పట్టణంలోని స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంపై సబ్ కలెక్టర్ చల్లా కల్యాణి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వైఎస్ఆర్సిపి తరపున మదనపల్లె నియోజకవర్గ సమన్వయకర్త ఎన్.నిస్సార్ అహమద్ సూచన మేరకు మేధావుల ఫోరమ్ రాష్ట్ర కార్యదర్శి వి.ఎస్.రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు వీలైనంత త్వరగా బూత్ లెవెల్ ఏజెంట్ల జాబితాను అందజేయాలని,బూత్ లెవెల్ ఆఫీసర్లతో సమన్వయం చేసుకుని నిఖార్సయిన ఓటర్ల జాబితా తయారుకు సహకరించాలని కోరారు.అనంతరం వి.ఎస్.రెడ్డి మాట్లాడుతూ బూత్ లెవెల్ ఆఫీసర్లకు జియోట్యాగింగ్ విధానం అమలు చేయాలని,ప్రతి ఓటర్‌ను ప్రత్యక్షంగా సంప్రదించిన తర్వాతనే నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు.అలాగే అధికార పార్టీల ఒత్తిళ్లకు లోనుకాకుండా అధికారులు నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని కోరారు.అనంతరం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌కు సంబంధించి సూచనలు,సలహాలతో కూడిన వినతిపత్రాన్ని సబ్ కలెక్టర్‌కు సమర్పించారు.

# అన్నమయ్య జిల్లా నూతన బ్రాహ్మణ కమిటీ ఎన్నిక ఏకగ్రీవం

## - జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులు ధర్మాధిపతి నాగభూషణ రావు వెల్లడి



మదనపల్లె (ప్రజా సీమ) : ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఇసుకపల్లి రామేశ్వర ప్రసాద్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేదం హరి ప్రసాదుల ఆధ్వర్యంలో మదనపల్లె పట్టణం స్థానిక జ్ఞానోదయ పాఠశాల నందు పాఠశాల వ్యవస్థాపకులు కామకోటి ప్రసాద రావు సమక్షంలో అన్నమయ్య జిల్లా నూతన బ్రాహ్మణ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. అన్నమయ్య జిల్లాలోని ఆరు నియోజకవర్గాల బ్రాహ్మణ ప్రతినిధులతో సమావేశమై కార్యవర్గ ప్రతినిధులను ఎన్నుకోవడం జరిగింది. ఇందులో గౌరవ అధ్యక్షులుగా గొల్లా పిన్ని ప్రకాష్,జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులుగా ధర్మాధిపతి నాగభూషణ రావు,జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షుడుగా అనంత లక్ష్మి శివకుమార్ శర్మ, జిల్లా కార్యదర్శిగా కాసల నాటి రామ్మూర్తి శర్మ,జిల్లా అధికార ప్రతినిధిగా నెరయనూరు మధు కుమార్,జిల్లా సహాయ కార్యదర్శిగా సరస్వతమ్మ,కోటికే పద్మారాణి,కోశాధికారిగా కైపా సురేంద్ర బాబు,రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కోదండ రామయ్య,కట్ట బాలసుబ్ర మణ్యం శర్మ,కాలేశ్వరం మధుసూదన్ రావు,జిల్లా ఉపాధ్యక్షులుగా అక్షింతల కుమార స్వామి,ఉప్పల దడియం ఫణీంద్ర శర్మ,మహిళా విభాగంలో సుజాత,జిల్లా సమన్వయ కర్తగా మునిగోటి శ్రీనివాస్ శర్మ,జిల్లా సహాయ కార్యదర్శిగా విరూపాక్ష దివాకర్,అన్నసాగరం రవి,గుమ్మరాజు వెంకటేశ్వరరావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిగిలిన కార్యవర్గ సభ్యులతో త్వరలో ప్రమాణ స్వీకారం జరపబడునని వారు తెలిపారు.

# 74 ఉడేగోళం గ్రామంలో ఒక నెల - ఒక నియోజకవర్గం - నాలుగు సందర్శనలు కార్యక్రమం

## - పాల్గొన్న ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, తదితరులు..




అనంతపురం,మే 22 : రాయదుర్గం మండలంలోని ఉడేగోళం గ్రామంలో 74 ఉడేగోళం గ్రామంలో శుక్రవారం ఒక నెల – ఒక నియోజకవర్గం – నాలుగు సందర్శనలు కార్యక్రమం నిర్వహించగా, కార్యక్రమంలో ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలు, రైతుల నుంచి సమస్యలను తెలుసుకుని వారి నుంచి వినతి పత్రాలను విప్, కలెక్టర్, జెసి స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ ఒక నెల – ఒక నియోజకవర్గం – నాలుగు సందర్శనలు కార్యక్రమం కింద 74 ఉడేగోళం గ్రామాన్ని ఎంచుకోవడం అదృష్టమని, ప్రతి శుక్రవారం నాలుగు వారాలపాటు జిల్లా కలెక్టర్ గ్రామంలో ఈ కార్యక్రమంలో పాల్గొంటారని, దీంతో ఈ గ్రామంలో ఉన్న సమస్యలు పరిష్కారం అయ్యేందుకు అవకాశం ఉంటుందన్నారు. గ్రామ ప్రజలందరూ అధికారులతో సహకరించి ఏవైనా సమస్యలు ఉంటే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటారన్నారు. గ్రామంలో రెవెన్యూ సమస్యలతో పాటు మిగిలిన సమస్యలు కూడా పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యలన్నీ కూడా పరిష్కారం అవుతుంటాయని, ఒక నెల – ఒక నియోజకవర్గం – నాలుగు సందర్శనలు కార్యక్రమంలో విలేజ్ రెవెన్యూ ఆఫీసర్, ఆ విలేజ్ సర్వేయర్, మండల్ సర్వేయర్, మండల్ సిబ్బంది అందరూ కూడా ఆ ఒక్క రోజు పూర్తిగా గ్రామంలోనే ఉంటారన్నారు.

# ఆరోగ్యం

## బ్రేక్‌ఫాస్ట్‌లో ఇడ్లీ, దోశ తినడం వల్ల బరువు పెరుగుతారా?..

# ఇలాంటి ప్రమాదకర సమస్యలు కూడా!



చాలా మంది ఉదయాన్నే బ్రేక్‌ఫాస్ట్‌లో ఇడ్లీ లేదా దోశ తింటూ ఉంటారు. అయితే కొందరు ఫిట్ చాలెంజర్స్ ఉదయాన్నే ఇడ్లీ, దోశ తినడం వలన బరువు పెరుగుతారని చెబుతుంటారు. అందుకోసం దోశ, ఇడ్లీ తినడం మర్చిపోతుంటారు. అయితే అసలు ఇడ్లీలు, దోశ తినడం వలన నిజంగానే బరువు పెరుగుతారా? దీనిపై ఆరోగ్య నిపుణులు ఏమంటున్నారు? బరువు పెరగకుండా ఉండాలంటే ఎంత మొత్తంలో ఇడ్లీ, దోశ తినాలి అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం. మంచిదే కానీ.. ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో ఇడ్లీ, దోశ తినడం మంచిదే. వాటిని తినడం వలన ఎలాంటి బరువు పెరగరని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. వీటిలో ఎక్కువగా కార్బోహైడ్రేట్స్, క్యాలరీలు ఉంటాయని, వాటిని తినడం వలన ఎలాంటి బరువు పెరగరని చెబుతున్నారు. వీటిని తినడం ఆరోగ్యానికి మంచిదేనని సూచిస్తున్నారు. అయితే వీటిని చేసుకునేందుకు ఇందులో వినియోగించే నూనె, చట్నీల్లో వినియోగించే మసాలాలు వలన బరువు పెరిగే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. దోశ, ఇడ్లీల వల్ల బరువు పెరగడానికి గల కారణాలు: పిండి పదార్థాలు ఎక్కువగా ఉండటం: దోశ, ఇడ్లీలలో పిండి పదార్థాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి శరీరానికి శక్తిని అందించినప్పటికీ, ఎక్కువగా తీసుకోవడం వల్ల కొవ్వుగా మారుతాయి.

నూనె వినియోగం: దోశ వేయడానికి నూనె ఎక్కువగా వాడతారు. దీనివల్ల క్యాలరీలు పెరుగుతాయి. పరిమాణం: దోశ, ఇడ్లీలు ఎంత పరిమాణంలో తింటున్నారనేది కూడా ముఖ్యమైనది. ఎక్కువగా తినడం వల్ల బరువు పెరిగే అవకాశం ఉంది.

దోశ, ఇడ్లీలను ఆరోగ్యకరంగా ఎలా తీసుకోవాలి: తక్కువ పరిమాణంలో తీసుకోవాలి. నూనెను తక్కువగా ఉపయోగించాలి. కూరగాయలు, పప్పులు వంటి పోషక పదార్థాలను ఎక్కువగా తీసుకోవాలి. దోశ పిండిలో రాగులు, సజ్జలు వంటి చిరుధాన్యాలను కలపడం వల్ల పోషక విలువలు పెరుగుతాయి. బరువు తగ్గాలనుకునే వారికి సూచనలు:

దోశ, ఇడ్లీలకు బదులుగా ఉప్మా, పొంగల్, పెసరట్టు వంటి ఇతర ఆరోగ్యకరమైన బ్రేక్‌ఫాస్ట్ ఎంపికలను ఎంచుకోవచ్చు. వ్యాయామం చేయడం వల్ల బరువును నియంత్రించవచ్చు. డైటీషియన్ సలహా మేరకు ఆహారం తీసుకోవడం మంచిది.

# ఇంట్లోనే బీర్ తయారు చేసుకోవడం ఎలా?

**మనదేశంలో ఏ వ్యాపారమైనా లాభనష్టాలు ఉంటాయి కానీ నష్టం లేని వ్యాపారం ఏదైనా ఉందంటే అది లిక్కర్ వ్యాపారమే. షాపు షెట్టర్ తీసిన దగ్గర నుంచి షట్టర్ క్లోజ్ చేసే వరకు నిత్యం జనం రద్దీతో కిటకిటలాడే ఏకైక వ్యాపారం మన దేశంలో ఇదేనని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. అయితే మద్యం తాగేవాళ్లలో చాలామంది బీర్ ఎక్కువగా తాగుతుంటారు. ఎండాకాలం వచ్చిందంటే ఇంకా ఎక్కువగా బీర్లు తాగుతుంటారు. బీర్లలో అనేక రకాల వెరైటీలు ఉంటాయి. అయితే బీరుని ఇంట్లోనే తయారుచేసుకోవచ్చని మీకు తెలుసా? మద్యం షాపులలో దొరికే బీర్ టేస్ట్ మాదిరిగానే ఇంట్లోనే బీర్ ని తయారుచేసుకోవచ్చు. బీరు ప్రిపేర్ చేసుకోడానికి కావాల్సిన పదార్థాలు,తయారీ విధానం ఇక్కడ చూడండి.**

బీర్ చేసుకోడానికి కావాల్సిన పదార్థాలు –గోధుమలు –నల్ల ద్రాక్ష –బిర్యానీ ఆకులు, –పొడి మెంతి ఆకు –బిర్యానీ ఫ్లవర్ –చక్కెర –ఈస్ట్ పౌడర్

బీర్ తయారీ విధానం –ముందుగా ఓ బౌల్ లో గోధుమలు తీసుకొని బాగా కడిగిన తర్వాత కొన్ని నీళ్లు పోసి 1-2 గంటలు నానబెట్టాలి. –తర్వాత ఈ నానబెట్టిన గోధుమలను ఓ గుడ్డపై వేసి రాత్రంతా ఆ గుడ్డను చుట్టూ చుట్టి రాత్రంతా అలాగే ఉంచాలి. –తర్వాత రోజు ఉదయానికి అవి మొలకెత్తిన గింజలుగా అవుతాయి. ఇప్పుడు వీటిని ఎండలో ఎండబెట్టాలి. –గోధుమలు ఎండిన తర్వాత స్టవ్ మీద ఓ పాన్ పెట్టి అందులో వీటిని వేసి బ్రౌనిష్ కలర్ వచ్చేవరకు వేపుకోవాలి. –తర్వాత వాటిని లైట్ గా దంచుకోవాలి. –ఇప్పుడు స్టవ్ మీద ఓ గిన్నె పెట్టి అందులో 2 లీటర్ల నీళ్లు పోసి అవి కొంచెం వేడయ్యాక అందులో ఈ దంచిన గోధుమలను వేసి 20 నిమిషాల పాటు బాగా ఉడకబెట్టాలి. –తర్వాత నీటిలో నుంచి గోధుమలను తీసి ఓ బౌల్ లోకి తీసి పెట్టుకోండి. –ఇప్పుడు ఆ స్టవ్ మీద ఉన్న గోధుమలను ఉడికించిన నీళ్లలోనే బిర్యానీ ఆకులు,పొడి మెంతి ఆకు,బిర్యానీ ఫ్లవర్ వేసి కలిపి 10 నిమిషాల పాటు ఉడికించండి. –తర్వాత నీటిని బాగా వడకట్టుకోండి. అందులోని ఆకులున్నీ తీసి ఓ బౌల్ లో వేసి పక్కనబెట్టేయండి. ఆ నీటిని ఇప్పుడు ఓ డబ్బాలో పోసి అందులో 1 కేజీ చక్కెర,1 స్పూన్ ఈస్ట్ పౌడర్,కొన్ని నల్ల ద్రాక్షలను బాగా పిసికి వేయండి. –తర్వాత డబ్బా మూత పెట్టి ఆ మూత మీద పైపు ముక్క పట్టేంత రంధ్రం చేయండి. –ఆ రంధ్రం గుండా డబ్బాలో ఓ చిన్న పైపు వేసి ఆ పైపు రెండో భాగాన్ని ఇంకో ఖాళీ గిన్నె లేదా సీసాలో పెట్టండి. ఇలా చేయడం వల్ల ఆ ద్రవం ఉన్న డబ్బాలోని గ్యాస్ అంతా పక్కనుండే సీసాలోకి వెళ్లిపోతుంది. –21 రోజుల తర్వాత డబ్బా మూత తీసి పైపు పక్కనపెట్టి అందులోని నీటిని అంతా వడకట్టుకోవాలి. –వడకట్టిన నీరుని ఐదైనా గాజు సీసాలోకి పోయేండి. అంతే బీర్ రెడీ. ఇది షాపులలో దొరికే బీరు టేస్ట్ లానే ఉంటది.








## మోదీ చెప్పిందిదే: ఒక్క చుక్క ఆయిల్ లేకుండా

# లంచ్ ఇలా చేసుకుంటే రోగాలు రమ్మన్నా రావు



ఆరోగ్యమే మహాభాగ్యం అన్న మన పెద్దల మాటలను తాజాగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ మరోసారి గుర్తుచేశారు. హెల్త్ హై తో సబ్ కుచ్ హై(ఆరోగ్యంగా ఉండే అన్నీ ఉన్నట్లే)అని, ఫిట్‌నెస్‌పై ప్రతీ ఒక్కరూ దృష్టిసారించాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. అందరూ తమ ఇళ్లల్లో వంటనూనెను తగ్గించాలని విజ్ఞప్తి చేశారు. ఊబకాయానికి ఇదే ప్రధాన కారణమన్నారు. దీంతో ఆయిల్ లేకుండా ఫుడ్ రెడీ చేసుకోవడం ఎలా ఇప్పుడు ప్రజలు ఇంటర్నెట్ లో తెగ సెర్చ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయిల్ చుక్క లేకుండా హెల్తీగా ఉండే లంచ్ రెసిపి ఎలా రెడీ చేసుకోవాలో ఇక్కడ చూడండి.

నో ఆయిల్ లంచ్ రెసిపి తయారీకి కావాల్సిన పదార్థాలు –రాజ్మా –అటుకులు –జీలకర్ర పొడి –మిరియాలు –ఉప్పు –పచ్చిమిర్చి –టమాటో –కొత్తిమీర –ఉల్లిపాయ –అవిసె గింజల పొడి –కీర దోసకాయ –క్యారెట్ –నిమ్మరసం

నో ఆయిల్ లంచ్ తయారీ విధానం –1 గ్లాసు రాజ్మాని శుభ్రంగా కడిగి 8 గంటల పాటు నానబెట్టుకోవాలి. – తర్వాత నానిన రాజ్మాని కుక్కర్ గిన్నెలో వేసి ఒక గ్లాస్ నీళ్లు అందులో పోసి మీడియం ఫ్లేమ్ మీద 6-8 విజిల్స్ వచ్చేదాకా ఉడికించాలి. –సాఫ్ట్ గా ఉడికిన రాజ్మాని ఓ గిన్నెలోకి తీసుకొని పక్కనపెట్టుకోండి. –ఇప్పుడు మరో గిన్నెలో 1 కప్పు లావు అటుకులు వేసి శుభ్రంగా కడిగి 10 నిమిషాలు నాననివ్వాలి. –తర్వాత ఓ బౌల్ లో కచ్చాపచ్చాగా దంచుకున్న 1 టీస్పూన్ మిరియాలు, అర టీస్పూన్ జీలకర్ర పొడి, అర టీస్పూన్ అవిసె గింజల పొడి, రుచికి సరిపడా ఉప్పు వేసి మెత్తం కలిసేలా కలిపి పక్కనపెట్టుకోండి. –ఇప్పుడు ఓ గిన్నెలో తొక్క తీసేసి కట్ చేసిన 1 కీరదోస ముక్కలు, 1 క్యారెట్ ని ముక్కలుగా,1 ఉల్లిపాయ చిన్న ముక్కలు,1 పచ్చిమిర్చి ముక్కలు, 1 టమాటో ముక్కలు, సన్నగా తరిగిన కొత్తిమీర, 1 టేబుల్ స్పూన్ నిమ్మరసం, ముందుగా కలిపి ఉంచిన మసాలా పొడిని కొంచెం వేసి మొత్తం కలిసేలా కలుపుకోండి. –ఇప్పుడు ఉడికించిన రాజ్మాలో కలిపి ఉంచుకున్న మసాలా పొడి కొంచెం వేసి మొత్తం కలిసేలా కలిపి పక్కనపెట్టుకోండి. –ఇప్పుడు నానబెట్టగా పొడి పొడిగా మారిన అటుకుల్లో సరిపడా పెరుగు,ఉప్పు వేసి కలిపి పక్కనపెట్టుకోండి. –ఇప్పుడు పల్లెంలో కట్ చేసి ఉంచుకున్న సలాడ్, పెరుగు కలిపిన అటుకులు,రాజ్మా వేసుకుంటే నో ఆయిల్ లంచ్ రెడీ.

## సమ్మర్ స్పెషల్ లస్సీ, సింపుల్‌గా

## చిటికెలో ఎలా చేసుకోవాలంటే?



సమ్మర్ వచ్చేస్తుంది గురూ. ఎండలు మండిపోవడం ఇప్పటి నుంచే మొదలయ్యాయి. ప్రజలందరూ కూల్ డ్రింక్స్, కూల్ వాటర్ తాగడం మొదలుపెట్టేశారు. ఈ ఎండలో అందరికీ ఎంతో ఇష్టమైన డ్రింక్ ఏదైనా ఉందంటే అది లస్సి. ఇది వేసవికాలంలో శరీరం చల్లగా ఉండడానికి ఉపయోగపడుతుంది. అలాగే శరీర వేడిని తగ్గిస్తుంది. దీనిని తయారుచేయడానికి చాలా మార్గాలు ఉన్నాయి. అందులో ఒకదాని గురించి ఈరోజు ఈ స్టోరీలో తెలుసుకుందాం.

కావలసిన పదార్థాలు: 1 కప్పు పెరుగు 1/2 కప్పు నీరు 2 టేబుల్ స్పూన్లు చక్కెర 1/4 టీస్పూన్ యాలకుల పొడి కొన్ని ఐస్ క్యూబ్స్

తయారీ విధానం: ఒక బ్లెండర్లో పెరుగు, నీరు, చక్కెర మరియు యాలకుల పొడిని వేసుకొని బాగా కలుపుకోవాలి. అదంతా బాగా నునుపుగా లేదా క్రీమీగా అయ్యేంత వరకు బాగా బ్లెండ్ చేసుకోవాలి. ఆ తరువాత అందులో ఐస్ క్యూబ్స్ వేసి మరోసారి బ్లెండ్ చేసుకోవాలి. ఆ తరువాత ఆ లస్సిని గ్లాసులో పోసుకోవాలి. దానిపై బాదం పలుకుల స్లైసెస్ చల్లేస్తే ఎంతో రుచికరమైన, ఆరోగ్యానికి ఎంతగానో మేలు చేసే లస్సి సిద్ధమైనట్లే. మీరూ ఓసారి ట్రై చేయండి మరి.

# సినిమా న్యూస్



## 'పెద్ది' స్పెషల్ సాంగ్.. చరణ్, శృతి స్టెప్పులు కిక్కిచ్చేలా..

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా తెరకెక్కుతున్న పాన్ ఇండియా చిత్రం పెద్దిపై రోజురోజుకు అంచనాలు మరింత పెరుగుతున్నాయి. విలేజ్ బ్యాక్ డ్రాప్ లో స్పోర్ట్స్ డ్రామాగా దర్శకుడు బుచ్చిబాబు సనా రూపొందిస్తున్న ఆ సినిమాకు సంబంధించిన ప్రతి అప్డేట్ కూడా సోషల్ మీడియాలో ఓ రేంజ్ లో వైరల్ అవుతోంది. తాజాగా మూవీ టీమ్ విడుదల చేసిన స్పెషల్ సాంగ్ ప్రోమో ఇప్పుడు అభిమానుల్లో కొత్త జోష్ నింపుతోంది. హెల్లల్లలో అంటూ రానున్న స్పెషల్ సాంగ్ కు సంబంధించిన చిన్న ప్రోమోను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. ఇందులో రామ్ చరణ్ తోపాటు స్టార్ బ్యూటీ శృతి హాసన్ కనిపించడంతో ఒక్కసారిగా సోషల్ మీడియాలో చర్చ మొదలైంది. ముఖ్యంగా వీరిద్దరి డ్యాన్స్ మూవ్స్ అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. మాస్ బీట్ కు తగ్గట్టుగా వేసిన స్టెప్పులు పాటపై అంచనాలను మరింత పెంచేశాయి. కంప్లీట్ సాంగ్ మార్చి 23న విడుదల కానుండగా, రేపు భోపాల్ లో నిర్వహించనున్న భారీ మ్యూజికల్ ఈవెంట్ లో రిలీజ్ చేయనున్నారు. ఆ పాటకు ప్రముఖ గేయ రచయిత అనంత్ శ్రీరామ్ లిరిక్స్ అందించగా, ఆస్కార్ విన్నర్ ఏఆర్ రెహమాన్ స్వరాలు సమకూర్చారు. ఇప్పటికే రెహమాన్ సంగీతం అంటే ప్రేక్షకుల్లో ప్రత్యేక ఆసక్తి ఉంటుంది. ఇప్పుడు అది స్పెషల్ సాంగ్ కావడంతో మరింత హైప్ ఏర్పడింది. ఫోక్ టచ్ తో పాటు మాస్ బీట్ కలిసి కంపోజ్ చేసినట్లు ప్రోమోను చూస్తే అర్థమవుతోంది. ముఖ్యంగా చరణ్ స్క్రీన్ ప్రెజెన్స్, శృతి గ్లామర్ పాటకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఇక ఈఆ పాటలో మరో హీరోయిన్ కూడా కనిపించనున్నట్లు సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. అయితే ఆమె ఎవరు? ఏ పాత్రలో కనిపిస్తారు? అన్న విషయాలపై మూవీ టీమ్ ఇంకా క్లారిటీ ఇవ్వలేదు. దీంతో అభిమానుల్లో ఆసక్తి మరింత పెరిగింది. మ్యూజిక్ ఈవెంట్ లో దీనిపై క్లారిటీ వచ్చే అవకాశం ఉందని టాక్ వినిపిస్తోంది. అయితే చరణ్- శృతి హాసన్ కాంబినేషన్ కు ఇప్పటికే మంచి క్రేజ్ ఉంది. 2014లో వచ్చిన ఎవడు సినిమాలో వీరిద్దరూ కలిసి నటించారు. ముఖ్యంగా పింపుల్ డింపుల్ పాటలో వీరి కెమిస్ట్రీ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. ఇప్పుడు దాదాపు 12 ఏళ్ల తర్వాత మళ్లీ ఒకే పాటలో కనిపించబోతుండటంతో అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇక పెద్దిలో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్ గా యాక్ట్ చేస్తోంది. శివరాజ్ కుమార్, జగపతిబాబు, బొమన్ ఇరానీ, దివ్యేందు శర్మ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. భారీ నిర్మాణ విలువలతో తెరకెక్కుతున్న ఆ చిత్రాన్ని వెంకట్ సతీష్ కిలారు నిర్మిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పిస్తున్నాయి. ఇప్పటికే మంచి బజ్ తెచ్చుకున్న పెద్ది ఇప్పుడు స్పెషల్ సాంగ్ తో మరింత హాట్ టాపిక్‌గా మారింది. ముఖ్యంగా చరణ్ మాస్ లుక్, రెహమాన్ సంగీతం, బుచ్చిబాబు మేకింగ్, కిక్కిచ్చే స్టెప్పులు సినిమాపై భారీ అంచనాలు పెంచుతున్నాయి. మరి జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న ఆ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఎలాంటి సంచలనాలు సృష్టిస్తుందో అంతా వేచి చూడాలి.



## ఒక్క లుక్ తో మాయ చేస్తున్న 'యానిమల్' బ్యూటీ!




యానిమల్' సినిమాతో నేషనల్ క్రష్‌గా మారిపోయిన బాలీవుడ్ బ్యూటీ త్రిప్తి దిమ్రి.. తన లేటెస్ట్ ఫోటో షూట్‌తో సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. సాంప్రదాయ దుస్తుల్లో అదిరిపోయే గ్రేస్‌తో సమ్మర్ స్టైల్ ఇన్‌స్పిరేషన్‌గా నిలిచింది. పచ్చని ప్రకృతి మధ్య, ఎండ కాంతిలో మెరిసిపోతూ అచ్చమైన భారతీయ నారిలా కట్టిపడేసింది. త్రిప్తి ఎలాంటి హెవీ మేకప్ లేకుండా చాలా సింపుల్‌గా కనిపించడానికి ఇష్టపడుతుంది. ఆమె న్యాచురల్ గ్లో, మెరిసే కళ్ళు, ఆకర్షణీయమైన నవ్వే ఈ ఫోటోల్లో మెయిన్ హైలెట్‌గా నిలిచాయి. ఆ విశేషాలు చూద్దాం.

ఈ ఫోటో షూట్ కోసం త్రిప్తి 'దృష్టి & జహాబియా' అనే లగ్జరీ ఫ్యాషన్ లేబుల్ డిజైన్ చేసిన వైబ్రెంట్ ఎత్నిక్ కో-ఆర్డ్ సెట్ వేసుకుంది. లైమ్ ఎల్లో రంగు స్లీవ్‌లెస్ కుర్తీపై పెద్ద పెద్ద తెల్లటి, గ్రీన్ కలర్ ఫ్లోరల్ డిజైన్లు ఉన్నాయి. ఇక దీనికి కాంబినేషన్‌గా లీఫీ ఎమరాల్డ్ గ్రీన్ కలర్ సిల్క్ దుపట్టాను భుజాలపై వేసుకుని రాయల్ లుక్‌లో మెరిసిపోయింది. బ్యాక్‌గ్రౌండ్‌లో పచ్చటి చెట్లు ఉండటం, త్రిప్తి కూడా గ్రీన్ కలర్ కాంబినేషన్ డ్రెస్ వేసుకోవడంతో ఈ ఫోటోలు చాలా కలర్‌ఫుల్‌గా వచ్చాయి. దీనికి తగ్గట్టుగానే త్రిప్తి తన ఇన్‌స్టాగ్రామ్‌లో "ఈరోజు నా మొక్కలతో ట్విన్నింగ్ చేస్తున్నా" అంటూ పెట్టిన క్యాప్షన్ కూడా ఫ్యాన్స్‌ను విపరీతంగా ఆకట్టుకుంటోంది.

ఈ ట్రెడిషనల్ లుక్‌ను మరింత ఎలివేట్ చేయడానికి త్రిప్తి సిల్వర్ జుమ్కాలను ఎంచుకుంది. పింక్ కలర్ పూసలు ఉన్న మల్టీ లేయర్ సిల్వర్ జుమ్కాలు, చేతికి సిల్వర్ బ్రాస్‌లెట్, వేలికి పెద్ద రింగ్ పెట్టుకుని క్లాస్ లుక్‌తో మాయ చేసేసింది.ఇక పీచ్ టోన్ మేకప్, లైట్ పింక్ లిప్‌స్టిక్‌తో ఆమె అందం మరింత రెట్టింపైంది. ప్రస్తుతం త్రిప్తి కెరీర్ ఫుల్ జోష్‌లో సాగుతోంది. రీసెంట్‌గా 'ధడక్ 2', షాహిద్ కపూర్‌తో 'ఓ రోమియో' సినిమాలతో మెప్పించిన ఈ బ్యూటీ.. త్వరలో ఓటీటీలోకి రాబోతోంది. ఇక మాధురీ దీక్షిత్‌తో కలిసి నటించిన కామెడీ థ్రిల్లర్ 'మా బెహన్' జూన్ 4 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానుంది. ఇక తెలుగులో రెబల్ స్టార్ ప్రభాస్, సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో వస్తున్న 'స్పిరిట్' సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇవ్వబోతోంది. గ్లామర్ షో మాత్రమే కాదు.. ఇలా పద్ధతిగా, సింపుల్‌గా సాంప్రదాయ లుక్‌లో కనిపించినా త్రిప్తి దిమ్రి లుక్స్‌కు ఫ్యాన్స్ ఫిదా అయిపోవాల్సిందే. తన న్యాచురల్ బ్యూటీతో సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తున్న ఈ 'యానిమల్' బ్యూటీ, రాబోయే రోజుల్లో 'స్పిరిట్' మూవీతో టాలీవుడ్‌ను కూడా ఒక ఊపు ఊపడం ఖాయంగా కనిపిస్తోంది.

## అఖిల్ 'లెనిన్'.. అసలు సౌండ్ లేదేంటి?



అక్కినేని హీరో అఖిల్ కెరీర్ లో ప్రస్తుతం లెనిన్ సినిమా కీలకమన్న విషయం తెలిసిందే. హీరోగా ఎంట్రీ ఇచ్చి దాదాపు పదేళ్లు పూర్తవుతున్నా ఇప్పటివరకు అఖిల్ కు కంప్లీట్ కమర్షియల్ హిట్ మాత్రం దక్కలేదు. ప్రతి సినిమాతో కొత్త ప్రయత్నం చేస్తున్నా బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాలు రాకపోవడంతో ఈసారి మాత్రం మాస్ ఆడియన్స్ ను టార్గెట్ చేస్తూ లెనిన్ తో స్ట్రాంగ్ కంబ్యాక్ ఇవ్వాలని చూస్తున్నారు. ఏజెంట్ తర్వాత అఖిల్ గ్యాప్ తీసుకోవడం కూడా లెనిన్ మూవీపై ఆసక్తి పెంచింది. దర్శకుడు మురళీ కిషోర్ అబ్బూరు తెరకెక్కిస్తున్న ఆ చిత్రం మాస్ యాక్షన్ ఎంటర్టైనర్ గా రూపొందుతోంది. ఇందులో అఖిల్ సరసన భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్ గా యాక్ట్ చేస్తున్నారు. అన్నపూర్ణ స్టూడియోస్, సితార ఎంటర్టైన్మెంట్స్ సంస్థలు కలిసి గ్రాండ్ గా నిర్మిస్తున్నాయి. నిర్మాతలుగా నాగార్జున, నాగవంశీ వ్యవహరిస్తుండగా, తమన్ మ్యూజిక్ అందిస్తున్నారు. సినిమా కోసం అఖిల్ తన లుక్ ను కంప్లీట్ గా మార్చుకున్నట్లు కొన్ని రోజులుగా టాక్ వినిపిస్తోంది. మాస్ బాడీ లాంగ్వేజ్ తో పాటు యాక్షన్ ఎపిసోడ్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. అందుకే అభిమానులు కూడా సినిమాపై భారీ అంచనాలు పెట్టుకున్నారు. ముఖ్యంగా మాస్ ఇమేజ్ కోసం అఖిల్ చేస్తున్న ప్రయత్నం ఎలా ఉండబోతుందన్న ఆసక్తి నెలకొంది. మొదట సినిమాను మే 1న విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేశారు. అయితే అదే సమయంలో రామ్ చరణ్ హీరోగా తెరకెక్కుతున్న పెద్ది విడుదల తేదీ ఏప్రిల్ 30గా ప్రకటించడంతో పోటీని తప్పించుకునేందుకు లెనిన్ విడుదలను వాయిదా వేశారు. తర్వాత పెద్ది కూడా జూన్ 4కు మారడంతో లెనిన్ ను జూన్ 26న విడుదల చేయాలని ఫిక్స్ చేశారు. అయితే ప్రస్తుతం సోషల్ మీడియాలో ఎక్కువగా వినిపిస్తున్న ప్రశ్న మాత్రం ఒక్కటే. అసలు లెనిన్ సౌండ్ ఎక్కడ? అని అభిమానులు ప్రశ్నిస్తున్నారు. రిలీజ్ కు పెద్దగా సమయం లేకపోయినా ఇప్పటివరకు సరైన ప్రమోషన్స్ కనిపించకపోవడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. సాధారణంగా సినిమాలకు విడుదలకు రెండు మూడు నెలల ముందే గ్లింప్స్, టీజర్లు, పాటలు, పోస్టర్లతో హైప్ పెంచే ప్రయత్నం జరుగుతుంది. కానీ లెనిన్ విషయంలో మాత్రం ఇంకా ఆ స్థాయి సందడి కనిపించడం లేదు. దీనికి ప్రధాన కారణం షూటింగ్ ఇంకా కొనసాగుతుండటమేనని సమాచారం. కొన్ని కీలక యాక్షన్ సన్నివేశాలతో పాటు పాటల చిత్రీకరణ పెండింగ్ లో ఉన్నట్లు తెలుస్తోంది. అందుకే ప్రమోషన్స్ ను మేకర్స్ ఆలస్యం చేస్తున్నారనే టాక్ వినిపిస్తోంది. కానీ ఇదే పరిస్థితి కొనసాగితే సినిమాపై ఉన్న ప్రారంభ హైప్ తగ్గిపోయే ప్రమాదం ఉందని చెప్పాలి.

## అగ్ర నిర్మాతపై అలిగిన త్రిష?



టాలీవుడ్‌లో తిరుగులేని బ్లాక్‌బస్టర్ చిత్రాలను నిర్మించి.. ప్రస్తుతం దర్శకుడిగా వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు అగ్ర నిర్మాత ఎమ్ఎస్ రాజు. ఆయన దర్శకత్వంలో తెరకెక్కిన సరికొత్త చిత్రం -అగధ- త్వరలోనే విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా మీడియా ఇంటర్వ్యూలలో పాల్గొంటున్న ఆయన తన సుదీర్ఘ సినీ ప్రయాణంలోని ఎన్నో ఆసక్తికరమైన జ్ఞాపకాలను అభిమానులతో పంచుకుంటున్నారు. ఈ క్రమంలోనే ఒకప్పటి స్టార్ హీరోయిన్ త్రిషతో తనకున్న ప్రత్యేక అనుబంధాన్ని.. ఒక సినిమా షూటింగ్ సమయంలో జరిగిన సరదా సంఘటనను తాజాగా గుర్తు చేసుకున్నారు. ఎమ్ఎస్ రాజు నిర్మాణంలో సిద్ధార్థ్- త్రిష కాంబినేషన్‌లో వచ్చిన -నువ్వొస్తానంటే నేనొద్దంటానా- చిత్రం ఎంతటి ఘనవిజయం సాధించిందో అందరికీ తెలిసిందే. అయితే ఆ తర్వాత అదే బ్యానర్‌లో సిద్ధార్థ్ హీరోగా -ఆట- సినిమాను ప్రకటించినప్పుడు అందులో హీరోయిన్‌గా తనను తీసుకోలేదని త్రిష తీవ్రంగా అలిగిందట. ఆ సినిమా కోసం త్రిష ఎమ్ఎస్ రాజుకు ఫోన్ల మీద ఫోన్లు చేసి.. తానే స్వయంగా షూటింగ్‌కు వచ్చేస్తున్నానని కూడా చెప్పిందట. కానీ అప్పటికే ఆ పాత్ర కోసం ఇలియానాను ఎంపిక చేసి షూటింగ్ కూడా ప్రారంభించడంతో ఎమ్ఎస్ రాజు కాస్త ఇబ్బందికర పరిస్థితిని ఎదుర్కొన్నారు. తాము అప్పటికే రాజమండ్రి గోదావరి నది మధ్యలో బోటుపై షూటింగ్ చేస్తున్నామని.., ఇప్పుడు చిత్రీకరణ ఆపడం సాధ్యం కాదని నచ్చజెప్పిన తర్వాతే త్రిష తన ప్రయాణాన్ని ఆపుకుందని ఎమ్ఎస్ రాజు వివరించారు. ఆ రోజు సాయంత్రం షూటింగ్ ముగిసిన తర్వాత త్రిష ఎక్కడ ఫీలయ్యిందో అని ఆయనే తిరిగి ఫోన్ చేసి, -నీతో షూటింగ్ జరిగినంత కంఫర్ట్‌గా ఎవరితోనూ అవ్వదమ్మా- అని అనగా.. త్రిష నవ్వుతూ -అవును కదా.. మీరు ఇబ్బంది పడుతున్నారు కదా!

Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma